Aruna Bhumi Telugu Daily
RNI APTEL/25/A1236
# అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు సంపుటి : 02 సంచిక : 35 ఎడిటర్ : ఆర్ చంద్రశేఖర్ రావు పేజీలు : 08, వెల రూ. 2 రూ/ సోమవారం 27-07 - 2026



విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం: ఎంపీ డీకే అరుణ

అరుణభూమి దినపత్రికకు
విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన అరుణభూమి తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

### కూటమి పాలనకు రెండేళ్లు:
# నేటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం
## నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

రెండేళ్ల కూటమి పాలనపై నేటి నుంచి 45 రోజుల పాటు డోర్ టు డోర్ ప్రచారం

ప్రభుత్వ విజయాలను, హామీల అమలును ప్రజలకు వివరించాలని నేతలకు చంద్రబాబు ఆదేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచన

అనుచరులుగా కాదు, నాయకులుగా ఎదగాలని పార్టీ శ్రేణులకు పిలుపు

గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రేపటి నుంచి (సోమవారం) 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'డోర్ టు డోర్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది.



2లో

## మన యువశక్తిని చూసి గర్వపడుతున్నా: 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

దేశ యువశక్తిపై గర్వంగా ఉందన్న ప్రధాని మోదీ

'మన్ కీ బాత్'లో యువత సాధించిన విజయాల ప్రస్తావన

'విక్రమ్-1' ప్రయోగంతో అంతరిక్ష రంగంలో నవశకం

సైన్స్ ఒలింపియాడ్స్‌లో స్వర్ణ పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 136వ ఎపిసోడ్‌లో దేశ యువత సాధిస్తున్న విజయాలపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతరిక్షం నుంచి సైన్స్ ఒలింపియాడ్స్ వరకు వివిధ రంగాల్లో యువత అద్భుత ప్రతిభ కనబరుస్తోందని, దేశ యువశక్తిని చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. ఇటీవల విజయవంతమైన 'విక్రమ్-1' ప్రయోగం ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో నింపిందని మోదీ పేర్కొన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యంలో ప్రైవేటు రంగం అభివృద్ధి చేసిన తొలి రాకెట్ అని,

## యూపీలో పొత్తుకు సిద్ధం..
## అఖిలేశ్‌కు అసదుద్దీన్ ఓవైసీ ఓపెన్ ఆఫర్



2లో

యూపీలో బీజేపీని ఓడించేందుకు ఎస్పీతో పొత్తుకు సిద్ధమన్న అసదుద్దీన్ ఓవైసీ

ఇప్పుడే చర్చలకు సరైన సమయం, ఎన్నికల తర్వాత బాధపడొద్దని అఖిలేశ్‌కు సూచన

దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో మరోసారి



## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?

కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లేఖ

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని ఖండించిన రాహుల్

శాంతియుత నిరసనపై పెల్లెట్ గన్లు వాడారని తీవ్ర ఆరోపణ

దాడికి అనుమతి ఎవరు ఇచ్చారో చెప్పాలని లేఖలో డిమాండ్

మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకున్నారని విమర్శ

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత వారం విద్యార్థులపై జరిగిన పోలీసు దాడి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. విద్యార్థులపై జరిగిన ఈ "క్రూరమైన దాడి"కి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆదివారం ఒక లేఖ రాశారు. ఈ దాడిలో ప్రాణాంతకమైన పెల్లెట్ గన్లను ప్రయోగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, జూలై 20న జంతర్ మంతర్ వద్ద "న్యాయమైన, జవాబుదారీతనంతో కూడిన విద్యా వ్యవస్థ" కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

### ఈ అవినీతిని కట్టడి చేయకుంటే
# ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది
## మాకు ఆత్మగౌరవం కావాలి

నియోజకవర్గ పరిధిలో గౌరవం లేదంటూ ఆక్రోశం

కనీస సమాచారం లేకుండానే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రభుత్వ శాఖల్లో, కొందరు అధికారుల్లో అవినీతి విపరీతంగా పెరుగుతోంది

డిప్యూటీ సీఎం భట్టికి దళిత ప్రజాప్రతినిధుల గోడు



రాష్ట్రంలోని దళిత ప్రజా ప్రతినిధులు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధపడ్డారు. పార్లమెంటు సభ్యులుగా, శాసనమండలి, శాసన సభ్యులుగా ప్రజాక్షేత్రంలో గెలిచినప్పటికీ... ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద కనీస మర్యాద లేకపోవడం పరాజయం కంటే ఘోర అవమానంగా భావిస్తున్నట్లు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధిగా గెలిచినందుకే ఈ అవమానాలు పడాల్సి వస్తుందా? అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం

చిగురుగుంట-బి.సానత్తం గనుల్లో 12,500 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా



2లో

ఏపీ తలుపుతట్టిన మరో 'బంగారు' అవకాశం..

చంద్రబాబు సొంత జిల్లాలో భారీ పసిడి నిక్షేపాలు!

ఈ-వేలంలో పాల్గొనడానికి ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ సన్నాహాలు

వేలం లేకుండానే గనుల్ని కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు ప్రభుత్వం కసరత్తు



2లో

## మోదీ ప్రభుత్వ అహంకారం ఓడింది

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.. ఘాటుగా స్పందించిన మల్లికార్జున ఖర్గే
- విద్యార్థుల గొంతుక ప్రభుత్వ గర్వాన్ని దించిందని వ్యాఖ్య
- ఇది యువత విజయం, మోదీ మొండితనం ఓటమన్న ఖర్గే
- ప్రియాంక గాంధీ రియాక్షన్ వైరల్



2లో

### మన రాష్ట్రంలోనూ అడుగుతున్నాం..
# రాజీనామా చేస్తారా

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లుగా డీఎస్సీ అక్రమాలపై బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేస్తారా అని మాజీ సీఎం వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రశ్నించారు.

ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ పలు ఆరోపణలు చేశారు.

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లుగా డీఎస్సీ అక్రమాలపై బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేస్తారా అని మాజీ సీఎం వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ పలు ఆరోపణలు చేశారు. "నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఇది ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నైతికత, బాధ్యతాయుతమైన జవాబుదారీతనానికి ప్రతీకగా నిలుస్తోంది'.



2లో

## కర్ణాటక అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోకపోతే మనకు నీళ్లుండవు

తుంగభద్రపై అక్రమంగా డ్యామ్‌లు కడుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

కృష్ణా, భీమా ప్రాజెక్టుల నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు.

ఫ్యూచర్‌లో తెలంగాణకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తుంగభద్రపై అక్రమంగా డ్యామ్‌లు కడుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కృష్ణా, భీమా ప్రాజెక్టుల నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ఫ్యూచర్‌లో తెలంగాణకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, భీమా నదులపై కర్ణాటక కడుతున్న అక్రమ ప్రాజెక్టుల సందర్శనకు మాజీ మంత్రులు

## ఇది యువత సాధించిన విజయం
## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ




నీట్-యూజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

ఇది యువత సాధించిన విజయమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హర్షం

యువత గొంతును ఎప్పటికీ ఎవరూ అణచివేయలేరని ప్రియాంక వ్యాఖ్య

### వైఎస్ షర్మిల త్వరగా,
# సంపూర్ణంగా కోలుకోవాలి
## స్మగ్లర్లకు సహకరిస్తే ఉపేక్షించం: పవన్

కార్గిల్ విజయ్ దివస్..

అమరవీరులకు చంద్రబాబు, పవన్ నివాళి..

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే.. ఎవరినీ ఉపేక్షించబోమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హెచ్చరించారు.

కడప జిల్లా అవధూత కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో రూ.కోటిన్నర విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న విషయాన్ని అధికారులు పవన్‌కు తెలిపారు.

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే.. ఎవరినీ ఉపేక్షించబోమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. కడప జిల్లా అవధూత కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో రూ.కోటిన్నర విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న విషయాన్ని



### 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ అర్హతపై త్వరలో
# ఇండియా కూటమి నేతలను కలుస్తా
## బెదిరించడం మోడీకి అలవాటుగా మారింది

శాసనసభ, లోక్‌సభకు పోటీ చేసే కనీస వయో పరిమితిని 25 ఏళ్ల నుంచి 21కి తగ్గించే అంశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ మరోసారి స్పష్టం చేశారు.

ఇవాళ ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడిన సీఎం.. 21 ఏళ్ల వయస్సులోనే యువతీ యువకులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, సివిల్ సర్వెంట్లుగా, మేయర్లుగా, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా కాగలుగుతున్నప్పుడు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎందుకు అర్హులు కాకూడదన్నారు.



శాసనసభ, లోక్‌సభకు పోటీ చేసే కనీస వయో పరిమితిని 25 ఏళ్ల నుంచి 21కి తగ్గించే అంశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నా శాయశక్తులా

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం 27-07-2026

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..
## క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదేశం

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే వివాదంపై మూడుసార్లు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలైనప్పటికీ, ఆయన వైఖరిలో మార్పు రాకపోవడాన్ని ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా మందలించింది. కనీసం క్షమాపణ కూడా కోరకుండా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా లోతుకుంట పరిధిలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, వివాదాస్పద భూమి విషయంలో మళ్లీ జోక్యం చేసుకోబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదేశించింది. ఇలాంటి అధికారుల విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే, చట్టం ముందు అందరూ సమానమే అనే ప్రాథమిక సూత్రం దెబ్బతింటుందని కోర్టు పేర్కొంది. కేసులో ప్రతివాది కాకపోయినప్పటికీ, సదరు అధికారి తనకు సర్వాధికారాలు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు చరిత్రలోనే ఇటువంటి ప్రవర్తన చూడలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అడ్వొకేట్ జనరల్ అభ్యర్థన మేరకు ప్రస్తుతం సంయమనం పాటిస్తున్నామని, లేనిపక్షంలో కస్టడీకి ఆదేశించేవారమని హెచ్చరించారు. కేవలం ఒక జీవో ద్వారా ఏర్పాటైన హైడ్రాకు ఇన్ని అధికారాలు ఎక్కడివని, ఎంపిక చేసిన స్థలాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కేసు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. కమిషనర్ నూతన అఫిడవిట్ దాఖలు చేసిన అనంతరం, అవసరమైతే సైన్యాన్ని రంగంలోకి దింపడంపై గతంలో ఇచ్చిన ఆదేశాలను పరిశీలిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం తలుపుతట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖనిజ సంపద వెలికితీతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గనుల తవ్వకాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా అయిన చిత్తూరులో భారీ బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ గనులను దక్కించుకుని, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ద్వారానే బంగారం వెలికితీయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం చిగురుగుంట-బి.సానత్తం ప్రాంతంలోని గనుల్లో సుమారు 22 లక్షల టన్నుల బంగారు ఖనిజం ఉన్నట్లు అంచనా. నిపుణుల లెక్కల ప్రకారం.. ఒక టన్ను ఖనిజాన్ని శుద్ధి చేస్తే 5.64 గ్రాముల బంగారం లభించే అవకాశం ఉంది. ఈ లెక్కన మొత్తం ఖనిజం నుంచి ఏకంగా 12,500 కిలోల (12.5 టన్నుల) బంగారం వెలికితీయవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ గనులను ఏపీఎండీసీకే దక్కేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఏపీఎండీసీ ఈ గనుల కోసం నిర్వహించే ఈ-వేలంలో పాల్గొనడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ.37 కోట్ల బ్యాంకు గ్యారెంటీని కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. జులై నెలాఖరులోగా బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది. మరోవైపు వేలం ప్రక్రియ లేకుండానే ఈ గనులను నేరుగా ఏపీఎండీసీకి కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల తెలంగాణలోని సింగరేణికి రెండు బొగ్గు గనులను, ఒడిశాలో బాక్సైట్ లీజును కేంద్రం వేలం లేకుండానే కేటాయించింది. ఇదే పద్ధతిలో తమకు కూడా చిగురుగుంట గనులతో పాటు రామగిరి, రొద్దం, జవకుల గనులను కేటాయించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించనుంది. గతంలో ఈ ప్రాంతంలో తవ్వకాలు జరిగినా, పెరిగిన రవాణా ఖర్చులు, అప్పట్లో బంగారం ధరలు తక్కువగా ఉండటంతో 2000 సంవత్సరంలో గనులను మూసివేశారు. 2018లో జరిగిన వేలంలో ఎన్ఎండీసీ గనులను దక్కించుకున్నప్పటికీ, న్యాయపరమైన చిక్కులతో ముందుకు సాగలేకపోయింది. చివరికి ఎన్ఎండీసీ వెనక్కి తగ్గడంతో ఇప్పుడు ఈ గనులను దక్కించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమమైంది. వేలంలో గనులు దక్కితే, మరో సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు...
## శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం

తిరుపతి: తిరుమల కొండపై భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వారాంతం కావడంతో... శ్రీవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు శిలాతోరణం వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. శుక్రవారం (జులై 24) ఒక్కరోజే 78,721 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.98 కోట్లుగా నమోదైంది. శ్రీవారికి 38,018 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. టీటీడీ లడ్డూ విక్రయాల ద్వారా 4.37 లక్షల లడ్డూలను భక్తులకు అందజేసింది. అదేవిధంగా, అన్నప్రసాద కేంద్రాల్లో 2.87 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొండపై ఉన్న వైద్య కేంద్రాల్లో 3,682 మందికి వైద్య సేవలు అందించారు. నేడు ఆదివారం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమల యాత్రకు వచ్చే భక్తులు ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు.

## మోదీ ప్రభుత్వ అహంకారం ఓడింది

ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థుల నుంచి వెల్లువెత్తిన తీవ్ర నిరసనలు, విపక్షాల ఒత్తిడి నడుమ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రముఖ నటి ప్రియాంక చోప్రా సహా పలువురు ప్రముఖులు స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "ఇది సత్యానికి లభించిన విజయం. ప్రధాని మోదీ మొండివైఖరికి దక్కిన ఓటమి. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలందరిదీ ఈ విజయం" అని ఖర్గే అభివర్ణించారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

స్పందించిన ప్రియాంక చోప్రా

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ, "తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి ఇది దక్కిన భారీ విజయం" అని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ కాగా, దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జత చేసి తన మద్దతును చాటారు.

## మన యువశక్తిని చూసి గర్వపడుతున్నా:
## 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

భారత అంతరిక్ష రంగంలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఒకప్పుడు ఊహించలేనిదాన్ని మన యువ ఆవిష్కర్తలు సుసాధ్యం చేశారని, వారిలో అసాధారణ నైపుణ్యం, పట్టుదల ఉన్నాయని కొనియాడారు. చాలాకాలంగా ప్రైవేటు రంగానికి దూరంగా ఉన్న అంతరిక్ష రంగాన్ని యువత ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని తెరిచామని, దాని ఫలితాలను నేడు ప్రపంచం చూస్తోందని వివరించారు. అంతరిక్ష రంగంలోనే కాకుండా, సైన్స్ రంగంలోనూ మన యువత దేశానికి గర్వకారణంగా నిలుస్తోందని ప్రధాని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సైన్స్ ఒలింపియాడ్స్‌లో భారత విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారని చెప్పారు. ఈ నెలలో జరిగిన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్స్‌లో మన విద్యార్థులు సత్తా చాటారని తెలిపారు. ఫిజిక్స్ ఒలింపియాడ్స్‌లో మన ఐదుగురు విద్యార్థులు స్వర్ణ పతకాలు సాధించారని, దీంతో భారత్ మొదటి స్థానంలో నిలిచిందని మోదీ హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఫిజిక్స్ ఒలింపియాడ్స్‌లో భారత విద్యార్థులు స్వర్ణ లేదా రజత పతకాలు సాధిస్తూ వస్తున్నారని గుర్తుచేశారు. కెమిస్ట్రీ ఒలింపియాడ్స్‌లో పాల్గొన్న విద్యార్థులందరూ స్వర్ణ పతకాలు గెలుచుకున్నారని, ఇది ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన అని పేర్కొన్నారు. అలాగే, బయాలజీ ఒలింపియాడ్స్‌లో స్వర్ణంతో సహా పలు పతకాలు, మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్స్‌లో రెండు స్వర్ణాలు, నాలుగు రజతాలు సాధించారని వివరించారు. దేశ యువశక్తిని చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువత ఇలాంటి ఒలింపియాడ్స్, హ్యాకథాన్లలో పాల్గొని దేశానికి గర్వకారణంగా నిలుస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?

అయితే, భద్రతా బలగాలు వారిపై విచక్షణారహితంగా బలప్రయోగం చేశాయని ఆరోపించారు. భాష్పవాయువుతో పాటు, ప్రమాదకరమైన పెల్లెట్ గన్లను కూడా వాడారని, ఈ దాడిలో వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ముఖ్యంగా, మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని, వారి సున్నితమైన భాగాలపై దాడి చేశారని తీవ్రంగా ఆరోపించారు.

ఈ ఘటనలో 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్ కంటికి పెల్లెట్ తగలడంతో, అతను శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని రాహుల్ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆయన రెండు సూటి ప్రశ్నలు సంధించారు:

1. విద్యార్థులపై పెల్లెట్ గన్ల వంటి ప్రాణాంతక ఆయుధాలను ప్రయోగించడానికి హోం మంత్రిగా మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే, ఆ అధికారం ఎవరిచ్చారు?

2. సాధారణ దుస్తుల్లో వచ్చి విద్యార్థులను లాఠీలతో కొట్టిన వ్యక్తులు ఎవరు? వారిని రంగంలోకి దించింది ఎవరు?

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థి ఆందోళనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. జంతర్ మంతర్ ఘటనకు అమిత్ షానే ప్రత్యక్ష బాధ్యుడని రాహుల్ గాంధీ గతంలోనే ఆరోపించారు. తాజాగా లేఖ రాయడం ద్వారా ఈ అంశంపై ఒత్తిడిని మరింత పెంచారు. అయితే, రాహుల్ గాంధీ లేఖపై కేంద్ర హోం శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే అవసరమైన చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వర్గాలు ఇదివరకే స్పష్టం చేశాయి.

## వైఎస్ షర్మిల త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలి

అధికారులు పవన్‌కు తెలిపారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు స్మగ్లర్లకు సహకరిస్తున్నట్లు గుర్తించి, అతడినీ వెంటనే అరెస్టు చేశామని చెప్పారు. హరియాణా, కర్ణాటక, బెంగాల్‌లో వీరికి సహకరిస్తున్న మరికొందరిని గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వర్షపాతం, భూమిలో తేమ వంటి వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సీడ్ బాల్స్ పంపిణీని వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో సీడ్ బాల్స్ జార విడిచేందుకు మరిన్ని డ్రోన్ల సాయం తీసుకోవాలని సూచించారు. కార్గిల్ విజయ్ దివస్-2026 సందర్భంగా అమరవీరులకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు. కార్గిల్ యుద్ధంలో వారు చూపిన ధైర్యసాహసాలు, పోరాడిన తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశం కోసం అమరవీరులు చేసిన పోరాటం, త్యాగాలను స్మరించుకున్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ మేరకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఎక్స్ వేదికగా నివాళులు అర్పిస్తూ పోస్టులు పెట్టారు. 'తమ అసాధారణ ధైర్యసాహసాలతో భారతదేశానికి విజయాన్ని సాధించిన వీర సైనికులకు మనం ఘనంగా నివాళులర్పిస్తున్నాము. దుర్భేద్యమైన భూభాగం, అంతులేని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, వారు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి దృఢంగా నిలబడ్డారు. వారి మహోన్నత త్యాగం, సాటిలేని వీరత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూ దేశభక్తికి, జాతీయ గర్వానికి శాశ్వత చిహ్నంగా నిలుస్తున్నాయి' అంటూ చంద్రబాబు పోస్టు చేశారు. 'కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అసాధారణ శౌర్యం, అత్యున్నత త్యాగంతో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడి, త్రివర్ణ పతాక గౌరవాన్ని నిలబెట్టిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నా. కార్గిల్ కేవలం యుద్ధ విజయం మాత్రమే కాదు.. అది ధైర్యం, త్యాగం, భారతదేశ అఖండ స్ఫూర్తికి ప్రతీక. కార్గిల్ మంచు శిఖరాలపై ధైర్యవంతులైన సైనికులు అసాధ్యమైన సవాళ్లను ఎదుర్కొని, మన పవిత్ర మాతృభూమిలోని ప్రతి అంగుళాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఓ భారతీయ సైనికుడి ధైర్యం కంటే గొప్పది ఏదీ లేదని ప్రపంచానికి చాటి చెప్పారు.

## మన రాష్ట్రంలోనూ అడుగుతున్నాం.. రాజీనామా చేస్తారా

ఇప్పుడు ఇదే ప్రశ్నను మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా అడుగుతున్నాం. దాదాపు 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును ఫణంగా పెడుతూ, డీఎస్సీ పరీక్ష నిర్వహణలో జరిగిన అంతులేని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ, రాష్ట్రంలో అదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేస్తారా?, లేక అదే ఎన్డీఏ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే ప్రమాణాలు, విలువలు, జవాబుదారీతనానికి పూర్తిగా పాతర వేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తన కొడుకు పదవిని కాపాడుకుంటారా?." అంటూ జగన్ ట్వీట్‌లో ప్రశ్నించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేసిన ఆందోళనల వల్ల కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది మంది నిరుద్యోగులతో ముడిపడిన డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యతవహిస్తూ మంత్రి నారా లోకేశ్ కూడా రాజీనామా చేయాలని డిమాండ్లు వస్తున్నాయి. దీనిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్స్‌లో చంద్రబాబును ప్రశ్నించారు. "నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఇది ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నైతికత, బాధ్యతాయుతమైన జవాబుదారీతనానికి ప్రతీకగా నిలుస్తోందిఇప్పుడు ఇదే ప్రశ్నను మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా అడుగుతున్నాం. దాదాపు 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును ఫణంగా పెడుతూ, డీఎస్సీ పరీక్ష నిర్వహణలో జరిగిన అంతులేని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ, రాష్ట్రంలో అదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేస్తారా? లేక అదే ఎన్డీఏ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే ప్రమాణాలు, విలువలు, జవాబుదారీతనానికి పూర్తిగా పాతర వేస్తూ, సీఎం చంద్రబాబు నాయుడు తన కొడుకు పదవిని కాపాడుకుంటారా?" అని వైఎస్ జగన్ నిలదీశారు.

## కర్ణాటక అక్రమ ప్రాజెక్టులు
## అడ్డుకోకపోతే మనకు నీళ్లుండవు

శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ బృందం వెళ్లింది. కర్ణాటకలోని గూడూరు వద్ద కృష్ణానదిపై అక్రమంగా ఏర్పాటు చేసిన హైడ్రాలిక్ గేట్లను పరిశీలించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కర్ణాటకలోని ప్రాజెక్టులన్నీ పూర్తిగా నిండిపోయాయని తెలిపారు. తెలంగాణలో నీళ్లు లేక భూములు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. తుంగభద్రలో సిల్ట్ తీయక పూడికతో నిండిపోయిందని చెప్పారు. శ్రీశైలం నుంచి ఎప్పుడైనా నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చన్నారు. ఇరిగేషన్ శాఖకు సలహాదారుడిగా తెలంగాణ ద్రోహిని నియమించారని రేవంత్ సర్కార్‌పై శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 10 శాతం పనులు పూర్తి చేయట్లేదని అన్నారు. అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోకపోతే మనకు నీళ్లు ఉండవని చెప్పారు. హైడ్రాలిక్ గేట్లు పెట్టి చుక్క నీరు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రాలిక్ గేట్లు వెంటనే తీసేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికాకపోతే పాలమూరు ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నీళ్లు వదలకపోతే పాలమూరు ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. తుంగభద్ర డ్యాంలో తెలంగాణకు కూడా హక్కు ఉందని పేర్కొన్నారు. కనీసం నాలుగు టీఎంసీల నీటిని కిందకు వదలాలని డిమాండ్ చేశారు. నీళ్లు ఇచ్చేవరకూ తెలంగాణ ప్రజల పట్ల పోరాడతామని స్పష్టం చేశారు.

## 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ అర్హతపై త్వరలో
## ఇండియా కూటమి నేతలను కలుస్తా

కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ మరోసారి స్పష్టం చేశారు. ఇవాళ ఓ న్యూస్ ఏజెన్సీతో మాట్లాడిన సీఎం.. 21 ఏళ్ల వయస్సులోనే యువతీ యువకులు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, సివిల్ సర్వెంట్లుగా, మేయర్లుగా, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా కాగలుగుతున్నప్పుడు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎందుకు అర్హులు కాకూడదన్నారు. ఓటు హక్కు వయస్సు 21 ఏళ్లుగా ఉన్నప్పుడు, శాసనసభ, లోక్?సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీస వయస్సు 25 ఏళ్లుగా ఉండేదని కానీ ప్రస్తుతం ఓటు హక్కు వయస్సు 18 ఏళ్లకు తగ్గిందన్నారు. అందువల్ల ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 25 ఏళ్ల నుండి 21 ఏళ్లకు తగ్గించాలన్నారు.

### ఇండియా కూటమి నేతలను కలుస్తా:

వచ్చే ఆగస్టులో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో దీనిపై ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. తద్వారా ఈ అంశం పార్లమెట్?లో చర్చకు వస్తుందన్నారు. తొలుత తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి ఆ తర్వాత మా పార్టీ నాయకులు ఖర్గే, రాహుల్?తో సమావేశమై ఈ ప్రతిపాదనను వారి ముందు ఉంచుతానన్నారు. ఆ తర్వాత 'ఇండియా' కూటమిలోని అన్ని పార్టీల నాయకులను కూడా కలవాలనుకుంటున్నట్లు చెప్పురు. అనంతరం ఈ విషయంలో ముందడుగు ఎలా పడుతుందో చూద్దామన్నారు. విపక్షాలు లేవనెత్తే ఏ అంశాన్నైనా బెదిరింపులకు దిగడం, కేసులు పెట్టడం ద్వారా తొక్కిపెట్టడం ప్రధాని మోడీకి అలవాటుగా మారిందని సీఎం విమర్శించారు. ఈసారి మోడీ ఈడీ , సీబీఐ లను ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నించారు. పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, మహారాష్ట్రలలో రాజకీయ పార్టీలను చీల్చడం ద్వారా ప్రతిపక్షాలను బలహీనపరిచాలని కూడా చూశారు. కానీ ఈసారి దేశంలోని యువత అంతా రోడ్లపైకి వచ్చారు. వీధుల నుండి పార్లమెంట్ వరకు యువత పోరాడి మోడీని ఓడించారన్నారు.

### సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఎటాక్:

జెన్ జీ యువత రోడ్లపై పోరాటాలకు పరిమితం కాకుండా చట్టసభల్లోనూ వారికి ప్రాతినిధ్యం కల్పించేందుకు 21 సంవత్సరాలకే లోక్ సభ సభ్యునిగా, ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా శాసనసభలో తీర్మానం చేసిన కేంద్రానికి పంపుతామన్న సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. 'జెన్ జీ'కి రేవంత్ రెడ్డి అంత ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే తన పార్టీలో ఓ యువ ఎమ్మెల్యేకు విద్యాశాఖను ఇవ్వాలని అన్నారు. చేతనైతే జీహెచ్ఎంసీకి 'జెన్ జీ' మేయర్‌ను చేయండి అంటూ సవాల్ విసిరారు. రాజ్యాంగ నిర్మాతలు నిర్ణయించి వయో పరిమితిపై చర్చించాల్సి వస్తే తప్పకుండా పార్లమెంట్ సరైన వేదిక అని రఘునందన్ రావు అన్నారు.

## ఈ అవినీతిని కట్టడి చేయకుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది

ఇతర ప్రజాప్రతినిధుల మాదిరిగా తమకు కూడా గౌరవ మర్యాదలు దక్కాలని, అందరితో సమానంగా ప్రభుత్వంలో సముచిత ప్రాధాన్యం పొందాలని వారు కోరుతున్నారు. ఇందులో భాగంగా ఎస్సీ ప్రజాప్రతినిధుల కమిటీ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, కన్వీనర్ మల్లు రవి నేతృత్వంలో ఎస్సీ ఎంపీలు కడియం కావ్య, గడ్డం వంశీ, ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, ఏఆర్ నాగరాజు, మట్టా రాగమయి, మందుల సామేల్, కడియం శ్రీహరి తదితరులు శనివారం ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి గోడును వెళ్లబోసుకున్నట్లు తెలిసింది. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాల్లో గెలిపిస్తే... ఆయా ఎస్సీ ప్రజాప్రతినిధులకు ఏమాత్రం గౌరవం దక్కడం లేదంటూ ఉపముఖ్యమంత్రి ఎదుట వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ నియోజకవర్గాల్లో డివిజన్ స్థాయి అధికారి నుంచి మండల స్థాయి అధికారి వరకు ఎవరికి బదిలీ అయినా తమ దృష్టికి రావడం లేదని, కనీసం కొత్త అధికారులకు పోస్టింగ్ ఇస్తున్న విషయం కూడా కనీస సమాచారం ఉండడం లేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రితో సహా ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల పర్యటన వివరాలు కూడా తమకు తెలిదయం లేదని వివరించారు. ఈ అంశంపై జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు, చివరకు కలెక్టర్‌ను అడిగినా స్పందన రావడం లేదని, సచివాలయంలోని సంబంధిత శాఖ కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులకు ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నిస్తే వారు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని ఎస్సీ ప్రజాప్రతినిధులంతా మూకుమ్మడిగా భట్టి ముందు విన్నవించారు. ప్రాధాన్యత ఇస్తేనే నియోజకవర్గంలో పార్టీకి మరింత మంచిపేరు వస్తుందని, తదుపరి ఎన్నికల్లో మరింత మెజార్టీ వస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి భారీగా పెరుగుతోందని, కొందరు అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, వారితో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని వివరించారు. ఈ అవినీతిని అరికట్టకుంటే, అవినీతి అధికారులపై చర్యలు తీసుకుని వ్యవహారాన్ని కట్టడి

## కూటమి పాలనకు రెండేళ్లు:
## నేటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంత్రుల నుంచి బూత్ స్థాయి కన్వీనర్ల వరకు పార్టీ యంత్రాంగం మొత్తం ఈ అవుట్ రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని గుర్తుచేశారు. "94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో మనం గెలిచాం. నాటి ప్రభుత్వ విధ్వంసం, ఘోర తప్పిదాల వల్లే 151 సీట్ల పార్టీ 11 సీట్లకు పడిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి పార్టీల పోరాటాలు, ఎన్నికల వ్యూహాల వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. "ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎలాగైతే ప్రతి ఇంటికీ వెళ్లారో, ఇప్పుడు కూడా అదే విధంగా వెళ్లి మనం ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నామో చెప్పాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి" అని సూచించారు. పార్టీలో నాయకత్వ పటిమను పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "నాకు కావాల్సింది అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేస్తూ ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా మెలగాలి" అని ఆయన హితవు పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. గొడ్డలి పార్టీవిధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చంద్రబాబు కోరారు.

## ఇది యువత సాధించిన విజయం
## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ

ఢిల్లీ: నీట్-యూజీ పరీక్షల అవకతవకల వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని, వారి గొంతును ఎవరూ, ఎప్పటికీ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు. శనివారం తన లోక్‌సభ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడిన ప్రియాంక గాంధీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వార్త తనను కొంత భావోద్వేగానికి గురిచేసిందని తెలిపారు. "గత పది, పన్నెండేళ్లుగా మన యువత ఎప్పుడు చైతన్యవంతమవుతుందా అని నేను అనేకసార్లు నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నేడు దేశ యువత గళం విప్పింది, వారి గొంతు వినిపించింది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం" అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పిస్తూ, "ఆర్ఎస్ఎస్ తన భావజాలంతో మొత్తం విద్యా వ్యవస్థను నింపేస్తోంది. మన పూర్వీకుల సిద్ధాంతాలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారు. నిరసన తెలిపిన వారిపై అధికార బలాన్ని ప్రయోగించారు. అయితే, ప్రజలే అత్యంత శక్తివంతులని ప్రతి పాలకుడూ ఈ ఘటన ద్వారా గుణపాఠం నేర్చుకోవాలి. ఈ రోజు మన దేశాన్ని మనం తిరిగి నిలబెట్టుకుంటున్నాం" అని ఆమె వ్యాఖ్యానించారు. నీట్-యూజీ పేపర్ లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతుతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉద్ధృతంగా జరిగాయి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రజాస్వామ్య విజయంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సోనమ్ వాంగ్‌చుక్ అభివర్ణించారు.

## యూపీలో పొత్తుకు సిద్ధం..
## అఖిలేశ్‌కు అసదుద్దీన్ ఓవైసీ ఓపెన్ ఆఫర్

రాజకీయ సమీకరణాలు వేడెక్కుతున్నాయి. 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌కు పొత్తు కోసం బహిరంగ ఆహ్వానం పంపారు. బీజేపీని మరోసారి అధికారంలోకి రాకుండా నిలువరించేందుకు కలిసి పనిచేయడానికి ఇదే సరైన సమయమని ఆయన స్పష్టం చేశారు. మొరాదాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఓవైసీ మాట్లాడుతూ.. "ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని మజ్లిస్ కోరుకోవడం లేదు. అందుకే నేను చేతులు కలపడానికి, పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. మాట్లాడటానికి ఇదే సరైన సమయం. ఎన్నికలు ముగిశాక తర్వాత ఏడవద్దు" అంటూ అఖిలేశ్ యాదవ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తమ పార్టీ పోటీ చేయడం వల్ల ఎస్పీకి నష్టం జరుగుతుందనే వాదనను ప్రస్తావిస్తూ, ఆ నష్టం జరగకుండా ఉండేందుకే తాను పొత్తుకు సిద్ధంగా ఉన్నానని వివరించారు. అయితే, ఈ పొత్తులో తమకు సమాన గౌరవం, హక్కులు కావాలని ఓవైసీ స్పష్టమైన సంకేతాలిచ్చారు. "మా పోరాటం ఏ మతానికి వ్యతిరేకం కాదు. మా గౌరవం, న్యాయం కోసమే ఈ పోరాటం. అఖిలేశ్ యాదవ్ కుర్చీలో కూర్చుంటే, నేను కూడా ఆయన ముందు సమానంగా కూర్చుని హక్కులు, న్యాయం గురించి చర్చిస్తాను" అని ఆయన పేర్కొన్నారు. ఓవైసీ పొత్తు ప్రతిపాదనపై బీజేపీ వెంటనే స్పందించింది. ఇది బుజ్జగింపు రాజకీయాల కలయిక అని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు. "అఖిలేశ్, ఓవైసీ ఇద్దరూ బుజ్జగింపు రాజకీయాల్లో ఒకరితో ఒకరు పోటీ పడతారు. ఇప్పుడు 'పెద్ద భాయిజాన్ ఎవరు' అనే పోటీని పక్కనపెట్టి 'భాయిజాన్ కలయిక' కోసం చూస్తున్నారు. అందుకే ఓవైసీ, అఖిలేశ్‌కు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపుతున్నారు" అని ఆయన ఎద్దేవా చేశారు. కాగా, యూపీలో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షంగా సమాజ్‌వాదీ పార్టీ ఉంది. 2027 ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావిస్తున్న తరుణంలో ఓవైసీ ప్రతిపాదన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ ఆఫర్‌పై అఖిలేశ్ యాదవ్ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే
## ప్రచారంలో నిజం లేదు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ వద్ద ఉన్న స్పష్టమైన గణాంకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

## తక్షణమే మంత్రి రాజీనామా చేయాలి: బొత్స

డీఎస్సీ నిర్వహణలో అవకతవకలు జరిగాయని, బాధ్యత వహిస్తూ సంబంధిత మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణడిమాండ్ చేశారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఉత్తర్వులను మారుస్తూ అభ్యర్థులను అయోమయానికి గురిచేశారంటూ బొత్స మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 10 వేల కోట్లు నిలిచిపోయాయన్నారు. ఈ బకాయిల వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యాసంస్థల నిర్వహణ కూడా కష్టంగా మారిందని బొత్స ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న రూ. 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. తక్షణమే బకాయిలు విడుదల చేసి నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగుల జీవితాలతో కూటమి ఆటలాడుతోందని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "జీవోలు ఇష్టం వచ్చినట్లు మార్చేశారు. కూటమి పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు"డీఎస్సీ పరీక్షల్లో పారదర్శకత లేదు. కేంద్రంలో కూడా నీట్ పరీక్షలు లీక్‌పై ఇలాంటి కబుర్లు చెప్పారు. అక్కడ ఏమైంది?. విద్యా దీవెన పథకం వైఎస్సార్ తీసుకొచ్చిన పథకం. తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు కొనసాగించారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం: ఏపీ టీడీపీ చీఫ్

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతుందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రేపటి (27-06-2026) నుంచి 'ఇంటింటికి తెలుగుదేశం పార్టీ' కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం 45 రోజుల పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుందని చెప్పారు. ఆదివారం మంగళగిరిలోని కార్యాలయంలో పార్టీ కేడర్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని క్షేత్రస్థాయిలో ఇంటింటికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు.

# మహానందీశ్వర దేవస్థానం చైర్మన్‌గా నరాల చంద్రమౌళి రెడ్డి

ఎమ్మెల్యే బుడ్డాకు కృతజ్ఞతలు తెలియజేసిన నరాల చంద్రమౌళి రెడ్డి

దేవస్థానం అభివృద్ధికి, నిబద్ధతతో పనిచేస్తానన్నా చైర్మన్ చంద్రమౌళి రెడ్డి



నంద్యాల ప్రతినిధి,జులై 26, ఆరుణభూమి న్యూస్ :నంద్యాల జిల్లా మహానంది మండల కేంద్రంలో వెలిసిన నవనందులలో ఒకటైన శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా నరాల చంద్రమౌళి రెడ్డిని నియమించారు. దేవస్థానం చైర్మన్గా తన పేరును ప్రకటించి, ఈ బాధ్యతను అప్పగించిన శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక సేవల విస్తరణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కంచెల శివశంకర్ చౌదరి , మాజీ మండల కన్వీనర్ శ్రీ ఉల్లి మధు , అలాగే పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉడుముల వేటగానికి రిమాండ్



నంద్యాల ప్రతినిధి,జులై 26, ఆరుణభూమి న్యూస్ : నంద్యాల జిల్లా టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చైతన్య కుమార్ రెడ్డి మరియు బండి ఆత్మకూరు మండలం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జెడ్ నాసిర్ ఝూ వారి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం రాబడిన సమాచారం మేరకు రిజర్వేడు ఫారెస్ట్ ఎన్ ఆర్ కుంట నార్త్ బీట్ ఏరియా తైలం ప్లాంటేషన్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం చిన్నదేవ లాపురం గ్రామానికి చెందిన సుబ్బారావు అనే వ్యక్తిని పట్టుకొనగా అతని దగ్గర మూడు ఉడుములు చిక్కినవి అందులో రెండు బ్రతికి ఉండగా వాటిని ఫారెస్ట్ లో వదిలివేయడం జరిగింది ఒక ఉడుము చనిపోగా దానిని పోస్టుమార్టం నిమిత్తం రేంజ్ ఆఫీస్ నందు వెటర్నరీ డాక్టర్ తో పోస్టుమార్టం చేయించి దానిని దహనం చేయడమైనది. ఈకేసులో ఉపయోగించిన హీరో హోండా స్ప్లెండర్ మోటర్ బైక్ నెంబర్:ఏపీ22ఆ 1252 జప్తు చేసి ముద్దాయిని రిమాండ్ కు పంపామని నాసిర్ ఝూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారపరెడ్డి కుంట కుంట కుంట సెక్షన్ ఆఫీసర్ పి.ఖాసీం నాయక్, నాగరాజు సెక్షన్ ఆఫీసర్, ఎన్జీవో హైటికస్ శ్రీధర్ , నాగేంద్రయ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, మొబైల్ పార్టీ రాజేష్, ఫక్రుద్దీన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు ప్రొటెక్షన్ వాచర్స్ కిరణ్, ఉస్సమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో 'యముడు' చిత్ర బృందం సందడి.. రాయలసీమ బిడ్డ 'జగద్' సినిమాను ఆదరించాలని కోరిన మూవీ టీం



ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానున్న 'యముడు' చిత్ర బృందం సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో సందడి చేసింది. మూవీ టీం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, రామలక్ష్మి థియేటర్, ప్రతాప్ థియేటర్ పరిసర ప్రాంతాల్లో కలియదిరుగుతూ ప్రజలను ఉత్సాహపరిచారు. ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ ఏమిటంటే.. చిత్ర హీరో, దర్శక నిర్మాత మన రాయలసీమ బిడ్డ 'జగద్' కావడం. మన ప్రాంతానికి చెందిన యువకుడు ఎంతో కష్టపడి తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించి ప్రోత్సహించాలని మూవీ టీం కోరింది. ఈ సందర్భంగా స్థానికులను నేరుగా పలకరించిన చిత్ర యూనిట్.. న్యూస్ ఛానల్స్, పత్రికల ద్వారా ప్రేక్షకులకు చేరువవుతూ, ఆగస్టు 7న థియేటర్లలోకి వస్తున్న తమ 'యముడు' చిత్రాన్ని చూసి బ్లాక్ బస్టర్ హిట్ చేయాలని విజ్ఞప్తి చేసింది....

## జేసీ ఉమ్మమ్మ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి సామగ్రి విరాళం



పెద్దవడుగూరు, జూలై 26 :ఆరుణభూమి న్యూస్ : రేపు (27-07-2026) జేసీ ప్రభాకర్ రెడ్డి గారి సతీమణి జేసీ ఉమ్మమ్మ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దవడుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తెలుగుదేశం పార్టీ నాయకులు పలు ఉపయోగకర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పెద్దవడుగూరు మండల నాయకుడు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం కుర్చీలు (చైర్స్), వాటర్ క్యాన్లు, కూలర్లు, ఫ్యాన్లు అందజేయడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ సామగ్రిని అందించినట్లు తెలిపారు. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ జేసీ ఉమ్మమ్మ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవలో భాగంగా ప్రజలకు అవసరమైన చోట సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ దివాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మహానందిలో శ్రీ శాకాంబరి దేవీ ఉత్సవాలు



నంద్యాల ప్రతినిధి జులై 26 ఆరుణభూమి న్యూస్ :నంద్యాల జిల్లామహానంది క్షేత్రంలో ఆషాడ పౌర్ణమిని పురస్కరించుకొని మూడు రోజులపాటు ఘనంగా శాకాంబరిదేవీ ఉత్సవాలను నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. క్షేత్రంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజల అనంతరం ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు . నేటి నుంచి మూడు రోజుల పాటు వివిధ రకాలుగా అమ్మవారిని అలంకరిస్తామని మొదటి రోజు వివిధ రకాల ఆకుకూరలు, రెండవ రోజు వివిధ రకాల పండ్లు, మూడవరోజు వివిధ రకాల కాయగూరలతో మహానందిలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారిని ఉత్సవాల్లో భాగంగా అలంకరించడం జరుగుతుందన్నారు. సమృద్ధిగా వర్షాలు పడి పాడిపంటలు అభివృద్ధి చెందడానికి ఉత్సవాలను నిర్వహించనున్నట్టు ఈఓ తెలిపారు. లోకకళ్యాణార్థం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పురాణాల్లో కూడా ఉన్నట్లు తెలియజేశారు. మూడు రోజులపాటు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడంతోపాటు కదంబ ప్రసాదాన్ని కూడా అందజేయనున్నట్లు తెలిపారు. భక్తులు మహానంది క్షేత్రంలో వెలసిన స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని వారి కృపా కటాక్షాలు పొందాలని ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి భక్తులకు సూచించారు.

# డోన్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో బిఎల్ఏ-2 సర్ కార్యశాలను ఘనంగా నిర్వహించిన బిజెపి







(డోన్ ప్రతినిధి జులై 26 ఆరుణభూమి న్యూస్ : బిజెపి కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు,ఏపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ సూచనలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని అసెంబ్లీలలో సర్ కార్యశాలలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నంద్యాల జిల్లాలో డోన్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో 26-07-2026 వ తేదీన డోన్ పట్టణంలోని వెంకటాచలం మినీ ఫంక్షన్ హాల్ నందు సర్ బిఎల్ఏ-2 కార్యశాలను డోన్ అసెంబ్లీ బిఎల్ఏ-1 సందు వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు,బిజెపి నంద్యాల జిల్లా కోఇన్చార్జి అంబిలీ కాశీ విశ్వనాథ్, బిజెపి నంద్యాల జిల్లా సర్ కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్,బిజెపి నంద్యాల జిల్లా సర్ కోకన్వీనర్లు బొంకూరి రవి కుమార్,కొట్టె మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు,జిల్లా కోఇన్చార్జి అంబిలి కాశీ విశ్వనాథ్,సర్ కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్,వారు మాట్లాడుతూ సర్ ఫేజ్-1 జూన్ 15 నుండి మొదలయి జూలై 24 తేదీతో ముగిసింది.సర్ ఫేజ్-2 జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు జరుగుతుందని క్లైయిమ్స్, అభ్యంతరాలు ఉన్నట్లు అయితే ఫామ్ 6,ఫామ్ 7, ఫామ్ 8 తో అన్ని రకాల ఓట్లను పరిశీలించి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.సర్ డోన్ అసెంబ్లీ బిఎల్ఏ-1 సందు వెంకట రమణ,బిఎల్ఏ-2 లకు పలు సూచనలు ఇస్తూ,డోన్ అసెంబ్లీ లో సర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పేర్కొన్నారు. బిజెపి నంద్యాల జిల్లా సర్ కో కన్వీనర్ బొంకూరి రవి కుమార్ మాట్లాడుతూ.... కూటమి పార్టీల బిఎల్ఎ-2 లతో సమన్వయంతో పని చేస్తూ డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో సర్ కార్యక్రమమును దిగ్విజయంగా పూర్తి చేయాలని అన్నారు.బిజెపి నంద్యాల జిల్లా కో కన్వీనర్ కొట్టె మల్లికార్జున బిఎల్ఏ-2 సమావేశంను విజయవంతం చేసిన డోన్ అసెంబ్లీ అన్ని మండలాల అధ్యక్షులు, బిఎల్ఏ-2 లకు, బిజెపి నాయకులకు, యువ మోర్చ నాయకులకు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొగ్గరపు నటరాజ్,బిజెపి నంద్యాల జిల్లా కార్యదర్శి నాగ మోహన్ రెడ్డి, బిజెపి నంద్యాల జిల్లా కార్యదర్శి కావ్య శ్రీ,బిజెపి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వీరేష్,బిజెపి బీజేవైఎం నంద్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేష్,బిజెపి బిజెవైఎం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్,డోన్ అర్బన్ అధ్యక్షులు బద్రి సుధాకర్,బిజెపి ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదర్,బిజెపి బేతంచర్ల అర్బన్ అధ్యక్షులు మోహన్ రావు,బిజెపి బేతంచెర్ల రూరల్ మండల అధ్యక్షులు రమేష్ బాబు,డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల, పట్టణాల పదాధికారులు, మరియు డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఎల్ఏ-2లు, కార్యకర్తలు,వివిధ మోర్చాల నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా 27వ కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు

అమర వీర జవాన్లకు ఘనమైన నివాళులర్పించిన అపుస్మా అధ్యక్షులు



నంద్యాల ప్రతినిధి,జులై 26, ఆరుణభూమి న్యూస్ : 27వ కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలను ఆళ్లగడ్డ నియోజకవర్గం అపుస్మా యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కార్గిల్ అమర వీర జవాన్లకు ఘనమైన నివాళి అర్పించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని పాలసాగరం లోని ప్రభుత్వ ఎస్టి బాలుర వసతిగృహం విద్యార్థులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం ఖాదర్ హుస్సేన్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సి. రామకృష్ణ, ఆవోప చీఫ్ కన్వీనర్ జి.వెంకటసుబ్బయ్య , రహీం భాష కలిసి పాత బస్టాండ్ సర్కిల్లో విద్యార్థులు జాతీయ పతాకాలతో 27వ కార్గిల్ విజయ్ దివాస్ అమరవీర జవానుల చిత్రపటంతో భారత్ మాతాకీ జై, జై జవాన్, జై జై జవాన్ జై భారత్ వందేమాతరం కెప్టెన్ విక్రమ్ పాత్ర అమర్ రహే కెప్టెన్ మనోజ్ కుమార్ పాండే అమర్ రహే యోగేంద్ర సింగ్ యాదవ్ అమర్ రహే తెలుగు తేజం మేజర్ పద్మపాని ఆచార్య అమర్ రహే అంటూ నినాదాలతో కార్గిల్ అమర జవాన్లకు ఘనమైన నివాళి అర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ 1999లో మే జూన్ జూలై లో పాకిస్తాన్ తో కార్గిల్ యుద్ధంలో భారత్ విజేతగా నిలిచి నేటికీ 27 సంవత్సరాలు పాక్ దుర్మార్గపు నీచ దుష్ట పన్నాగాలను సమయస్ఫూర్తితో వీరోచితంగా పోరాడి మన దేశం కీర్తి పతాకాన్ని ప్రపంచ వీధిలో రెపరెపలాడించిన వీర జవానులైన విక్రమ్ బాత్రా, యోగేంద్ర సింగ్ యాదవ్ మనోజ్ కుమార్ పాండే మేజర్ పద్మ పానీ ఆచార్య తదితర జవానులను 73 రోజుల యుద్ధంలో వీరోచితంగా పోరాడిన 527 మంది అమర వీర జవానులను భారతజాతి ఉన్నంతకాలం స్మరిస్తూనే ఉంటుంది నాడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం మన నేటి స్వేచ్ఛ వారిచ్చిన స్వాతంత్ర్యాన్ని సరిహద్దుల్లో మంచు కొండల్లో కనురెప్ప వాల్చకుండా భారత సైనికుల ధైర్య సాహసాలు త్యాగం దేశభక్తి భారతజాతికి ఆదర్శం కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల అసాధారణ ధైర్య సాహసాలతో అచంచలమైన సంకల్పంతో దేశభక్తి త్యాగం కార్గిల్ విజయానికి నిదర్శనం భారత సైనికులు మనకందరికీ నిజమైన హీరోలు దేశభక్తులు విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని సైనికులుగా మాతృభూమి ఋణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు సి రామకృష్ణ మాట్లాడుతూ మొదట భారతదేశం తదుపరి ఇతర విషయాలకు మాత్రమే ఇవ్వాలి ఇంటి వరకే వ్యక్తిగత జీవితం బయటికి వస్తే అంత భారతీయుల మన్న స్పృహ అందరూ కలిగి ఉండడమే ఆ అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

# కవయిత్రులు రచయిత్రులు సమాజానికి దిశా నిర్దేశం చేయాలి!

స్టేట్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు కోకోపేడ్ చైర్మన్ , కవి అరిగెల బలరామమూర్తి




అమలాపురం ప్రతినిధి జూలై 26 ఆరుణభూమి న్యూస్ :సాహిత్యం సమాజానికి దర్పణం అని ఆ దర్పణా న్ని సున్నితమైన హృదయంతో మానవీయ దృక్పథంతో ఆవిష్కరించే వారు కవయిత్రులు రచయిత్రులే నని స్టేట్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు, కోకోపేడ్ చైర్మన్, కవి అరిగెల బలరామమూర్తి అన్నారు. ఆదివారం ఉదయం అమలాపురం లో కోనసీమ మహిళా మండలి భవనం వద్ద జరిగిన కోనసీమ రచయితల సంఘం నూతనంగా సంఘానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన రచయిత్రుల కవయిత్రుల వర్ధమాన కవయిత్రుల నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బలరామమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. బలరామమూర్తి మాట్లాడుతూ కవయిత్రులు కలం కేవలం భావ వ్యక్తీకరణకేపరిమితం కాకుండా నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ మానవత్వం నైతిక విలువలు పెంచే శక్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఇప్పుడే కలం పట్టిన వర్ధమాన కవయిత్రులు తమ రచనల ద్వారా మహిళా సాధికారత, బాలికల విద్య ,పర్యావరణ పరిరక్షణ ,సామాజిక న్యాయం, కుటుంబ విలువలు ,నైతిక విలువలు, సాంస్కృతిక వారసత్వం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే రచనలు చేయాలని సలహా ఇచ్చారు. మనసును కదిలించే కవిత్వం ద్వారా కథల ద్వారా జీవితాన్ని ప్రతిబింబించే చైతన్యవంతమైన సామాజిక స్పృహ కలిగించే రచనలు చేయడం వల్ల యువతలో మానవతా విలువలు, మంచి ఆలోచన విధానం పెరిగి వారిలో మార్పు వస్తుందని ఆయన అన్నారు. సభకు కోనసీమ రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి. వి.వి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కోనసీమ రచయిత సంఘం గత ఐదు సంవత్సరాలుగా నిరంతర సాహిత్య కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యానికి తీసుకురావడానికి కృషి చేస్తుందని, కవులను కళాకారులను గుర్తించి వారిని ఘనంగా సన్మానిస్తోందని తెలిపారు. వచన కవిత్వానికి పద్య కవిత్వానికి సమానంగా గుర్తింపు ఇస్తూ ప్రతిభ కలిగిన కవులను ఆదరిస్తున్నట్లు చెప్పారు. కవయిత్రులకు, వర్ధమాన కవయిత్రులకు రచయిత్రులకు సొంత వేదికను కల్పించాలనే లక్ష్యంతో నూతనంగా కోనసీమ రచయితలసంఘానికి అనుసంధానం చేస్తూ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా గౌరవ అధ్యక్షురాలుగా ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, ప్రముఖ సాహితీ పరిశోధకురాలు డాక్టర్ ప్రభల జానకి(న్యూఢిల్లీ)ని, అధ్యక్షురాలుగా కవయిత్రి పోలిశెట్టి అనంతలక్ష్మి దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. త్వరలో 20 మంది కవయిత్రుల తో నూతన కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సత్యనారాయణ చెప్పారు. ప్రతినెలా కవయిత్రులు సాహితీసమావేశం నిర్వహిస్తారని అని సత్యనారాయణ చెప్పారు. కవయిత్రులు సమాజంలోని సమస్యలను గుర్తించి వాటికి మంచి ఆలోచనత్మ క పరిష్కార మార్గాలను తమ తమ రచనలలో ప్రధానంగా ఆవిష్కరించడం నేటి కవయిత్రుల బాధ్యత అని ఆయన అన్నారు. కోనసీమ రచయితల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ కవయిత్రుల కవితలలో తెలుగు భాషా వైభవాన్ని సాహిత్య సంపదను భావితరాలకు అందించే సృజనాత్మకమైన రచన లు చేయాలని పాఠకుల్లో సేవాభావం ,దేశభక్తి, పర్యావరణ స్పృహ, ప్రకృతి పట్ల ప్రేమ కలిగించే సాహిత్యాన్ని సృష్టించాలని ఆయన కోరారు. మహిళా గౌరవం, సమానత్వం, విద్య, స్వావలంబన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కవయిత్రుల ను నరసింహమూర్తి కోరారు. కార్యక్రమంలో నిమ్మకాయల సురేష్, అల్లూరి జ్యోతి, డి .అనురాధ, ఎస్ .కృష్ణవేణి, ఎన్. సాయి లక్ష్మి, కే. అనసూయ, కుమారి చందన లక్ష్మీ బ్రాహ్మణి, ఎస్.సత్య, గిడ్డి సౌమ్య పాల్గొన్నారు.

## 95 శాతం మార్కులు సాధించిన 70 మంది ఎరుకుల విద్యార్థులకు రూ.10 వేల ఆర్థిక సహాయం



తుగ్గలి, జులై 26ఆరుణభూమి న్యూస్ :రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల్లో 95 శాతం పైగా మార్కులు సాధించిన ఎరుకుల కులానికి చెందిన 70 మంది విద్యార్థులకు ఏకలవ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం తోపాటు సీల్డ్ అందజేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు, తుగ్గలి మండలం కేపీ గుడిసెలకు చెందిన పి. వెంకటపతి తెలిపారు. ఆదివారం విజయవాడలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, గిరిజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప తదితరులు పాల్గొని విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో మరింత రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రతిభకు ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకుండా సహకరించడం కోసం ఏకలవ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. గిరిజన విద్యార్థులు విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

## రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శిగా ఎం. సుదర్శనం

తుగ్గలి, జులై 26ఆరుణభూమి న్యూస్ : తుగ్గలి డిప్యూటీ తహసీల్దార్ ఎం. సుదర్శనం పత్తికొండ డివిజన్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శిగా ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆఫీస్ సబార్డినేటర్ ఏం .నెట్టికంటయ్య జాయింట్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల వీఆర్ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శభాష్‌పురం శేఖర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కొత్త కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు పలువురు రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్ఏలు అభినందనలు తెలిపారు.

## గుండెపోటుతో మరణించిన లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాపరెడ్డి



బుక్కరాయసముద్రం జూలై 26 ఆరుణభూమి న్యూస్ : నార్పల ఎస్సీ కాలనీలో వైఎస్సార్సీపీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ నార్పల ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త లక్ష్మీనారాయణ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోనాల హరికృష్ణ, ఎస్సీ కాలనీ వార్డు సభ్యుడు రామకృష్ణ, మన్నీల మధుసూదన్, జై కుమార్, వేదాంతం, మోహన్,విశ్వనాధ్ రెడ్డి,రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో పాండురంగ-రుక్మిణి కల్యాణ మహోత్సవం



పామిడి, జూలై 26 ఆరుణభూమి న్యూస్ :పామిడి పట్టణంలోని డబ్బీదార్ ఫిర్కా శ్రీ పాండురంగస్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి శ్రీ రుక్మిణి సమేత పాండురంగస్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య కనులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.తిరుపతికి చెందిన అర్చకులు ఇ. వినోద్ శర్మ, కె.నందగోపాలా చార్యులు పాంచరాత్ర ఆగమ విధానంలో వేదోక్తంగా కల్యాణ తంతును నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో ముకుంద, ఫణి, నారాయణరావు, భవానీ ప్రసాద్ కల్యాణకర్తలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధ్యక్షులు జె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దివ్య కల్యాణాన్ని తిలకించి ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.

# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రగడ కోటయ్య

# జీవిత లక్ష్యం: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్






కర్నూలు ప్రతినిధి జూలై 26 ఆరుణభూమి న్యూస్ : చేనేత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సత్యాగ్రహ పోరాటాలు సాగించి, తన జీవితాన్ని వారి సంక్షేమానికే అంకితం చేసిన మహోన్నత నాయకుడు చేనేతోద్యమ సూర్యుడు ప్రగడ కోటయ్య అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వదేశీ ఉద్యమంలో చేనేతకు విశిష్ట స్థానం ఉందని, బ్రిటిష్ పాలనలో భారతదేశం నుంచి పత్తిని తక్కువ ధరలకు తీసుకెళ్లి విదేశాల్లో వస్త్రాలు తయారు చేసి మళ్లీ భారతదేశంలో అధిక ధరలకు విక్రయించే పరిస్థితులను ఎదుర్కోవడానికే స్వదేశీ ఉద్యమం రూపుదిద్దుకుందని తెలిపారు. ఆ ఉద్యమంలో ప్రగడ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఒకప్పుడు దేశంలో 50 నుంచి 60 శాతం మంది ప్రజలు చేనేత వస్త్రాలనే వినియోగించేవారని, ప్రస్తుతం యంత్రాలతో తయారయ్యే వస్త్రాల వినియోగం పెరిగిందన్నారు. అయినప్పటికీ చేతితో నేసిన చేనేత వస్త్రాల నాణ్యత, ప్రత్యేకతకు నేటి సమాజంలో మళ్లీ గుర్తింపు లభిస్తోందని చెప్పారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక డిజైన్లతో చీరలు, డ్రెస్సులు, ఫ్రాక్స్ తదితర వస్త్రాలను రూపొందిస్తే యువతను ఆకర్షించవచ్చని సూచించారు. గత పదేళ్లలో చేనేత పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందని, ముఖ్యంగా మధ్యతరగతి, ఉన్నత వర్గాల్లో చేనేత వస్త్రాలను ధరించడం గర్వకారణంగా భావిస్తున్నారని తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కొత్త డిజైన్లు రూపొందించాలని, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు మార్కెటింగ్‌లో కీలక పాత్ర పోషించాలని అన్నారు. యంత్రాలతో తయారయ్యే వస్త్రాలతో పోలిస్తే చేనేత వస్త్రాలు అత్యుత్తమ నాణ్యత కలిగి ఉండటంతో వాటికి సరైన మార్కెటింగ్ కల్పిస్తే కార్మికులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి మహానగరాల్లో చేనేత ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, అదే విధంగా చిన్న పట్టణాల్లోనూ చేనేతపై అభిరుచిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మిగనూరు లేదా కర్నూలు జిల్లాలో తయారయ్యే చేనేత ఉత్పత్తులకు జి.ఐ. ట్యాగ్ సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. మార్కెట్‌లో ఏ డిజైన్లకు ఎక్కువ డిమాండ్ ఉందో అధ్యయనం చేసి, చేనేత కార్మికులకు ఆ మేరకు శిక్షణ అందించాలని చేనేత శాఖ అధికారులకు సూచించారు. అనంతరం కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన ప్రముఖ సీనియర్ చేనేత కార్మికులను జాయింట్ కలెక్టర్ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏడీ నాగరాజు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా ప్రభుత్వ వైద్యం

### సీ హెచ్ సీ లో విజయవంతమైన శస్త్రచికిత్స





పామిడి, జూలై 26 ఆరుణభూమి న్యూస్ :పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్ సీ)లో వైద్యులు మహిళకు నిర్వహించిన ఒవేరియన్ మాస్ (అండాశయ గడ్డ) శస్త్రచికిత్స విజయవంతమైందని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్ తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, కడప జిల్లా ఆర్.ఎస్.కొండాపురం మండలం మురుగనపల్లి గ్రామానికి చెందిన సుదీప గత కొన్ని నెలలుగా ఒవేరియన్ మాస్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినా ఆశించిన ఫలితం లభించలేదని తెలిపారు. అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సకు సుమారు రూ.1 లక్ష ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో పామిడి సీ హెచ్ సీ లో ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిసి డాక్టర్ కమలాధర్‌ను సంప్రదించారు. రోగిని పరీక్షించిన అనంతరం ఆసుపత్రిలోనే శస్త్రచికిత్స చేయవచ్చని నిర్ణయించారు. డాక్టర్లు కమలాధర్, వై.ఎస్. రాఘవేంద్రరెడ్డి, మహేష్ కుమార్, హెడ్ నర్స్ శివకుమారి, స్టాఫ్ నర్స్ నాగరత్నమ్మతో కూడిన వైద్య బృందం సుమారు 9ఐ6 సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్న ఒవేరియన్ మాస్‌ను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి వేగంగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధునాతన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# చేనేతకు విశిష్ట సేవలందించిన మహనీయుడు ప్రగడ కోటయ్య

### రేపల్లెలో ఘనంగా ప్రజాబంధు ప్రగడ కోటయ్య 111వ జయంతి



రేపల్లె, జూలై 26, ఆరుణభూమి న్యూస్ : ప్రజాబంధు, మాజీ రాజ్యసభ సభ్యులు, చేనేత ఉద్యమ స్ఫూర్తిదాత కీర్తిశేషులు ప్రగడ కోటయ్య 111వ జయంతి వేడుకలు ఆదివారం రేపల్లె చేనేత సహకార సంఘం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రాంగణంలోని ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేపల్లె చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు మాట్లాడుతూ, చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రగడ కోటయ్య జీవితాంతం అవిశ్రాంతంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యుడిగా సేవలందిస్తూ చట్టసభల్లో చేనేత కార్మికుల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి వారి సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. రేపల్లె, గుంటూరు, మద్రాసు ప్రాంతాల్లో సత్యాగ్రహాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిని చేనేత పరిశ్రమ సమస్యలపై ఆకర్షించడంతో పాటు, చేనేత పరిరక్షణకు అవసరమైన పథకాల అమలుకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం హర్షణీయమని, ఇందుకు చేనేత వర్గాల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ పద్మశాలి సంఘం కార్యదర్శి అవ్వారు శ్యామసుందరరావు, కోశాధికారి రాచాభత్తుని వెంకట కాళేశ్వరరావు, సీనియర్ నాయకుడు కునేర్ల సుబ్బారావు, రాచాభత్తుని శ్రీనివాసరావు, వంగర కిరణ్, అడిగోపుల చాముండి ప్రసాద్, రేపల్లె చేనేత సహకార సంఘం మాజీ సభ్యుడు పట్టెం లీలాకృష్ణ, సంఘం మేనేజర్ జి. సాంబశివరావు, చేనేత కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రగడ కోటయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# శ్రీ షిరిడి సాయిబాబా సజీవ శిల్ప విగ్రహాన్ని ఆవిష్కరించిన

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...





బుక్కరాయసముద్రం జూలై 26 ఆరుణభూమి న్యూస్ : బుక్కరాయసముద్రం చెరువు కట్టపై ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 23 అడుగుల శ్రీ షిరిడి సాయిబాబా సజీవ శిల్ప విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, సజీవ శిల్పాల రూపకర్త రాజేష్ అత్యంత అద్భుతమైన నైపుణ్యంతో ఈ సాయిబాబా విగ్రహాన్ని రూపొందించారు. షిరిడి అనంతరం భక్తులను విశేషంగా ఆకట్టుకునేంత అద్భుతమైన సజీవ శిల్ప రూపంలో సాయిబాబా విగ్రహం బుక్కరాయసముద్రంలో ప్రతిష్టంచడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ పుణ్యక్షేత్రం భవిష్యత్తులో భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన లక్ష్మీ పూజ -- గోరింటాకు మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాష్టకం పారాయణం, దేవీ ఖడ్గమాల పారాయణం, శ్రీ షిరిడి సాయిబాబా చాలీసా, అష్టలక్ష్మీ స్తోత్రం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయినాథ్ సేవా సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం , శాశ్వత గౌరవ అధ్యక్షులు విజయనాథ్ , ఇరిగేషన్ డీఈ రాజా ,కన్వీనర్ లక్ష్మీనారాయణ , సింగిల్ విండో అధ్యక్షులు కేసన్న ,నాయకులు శ్రీరామ్ రెడ్డి , జీసీ బాబు , పొడరాళ్ల రవీంద్ర , ఓబుళపతి , తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో సాయిబాబా భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్గిల్ అమలవీరులకు దేశ ప్రజలు నివాళులు

### కార్గిల్ విజయానికి




అమరవీరుల త్యాగాలు దేశభక్తికి దేశమాత రక్షణకు భారత సైనికులు చూపిన ధైర్య సాహసాలకు జోహార్లు/ వీరమరణం పొందిన సైనికుల ధైర్య సాహసాలు భారతదేశ ప్రజల హృదయాలలో ఆ విజయం చిగురిస్తూనే ఉంది/ సరిహద్దుల్లో ప్రాణాలుఅర్పించిన అమరవీరుల త్యాగమే మన స్వేచ్ఛకు శాశ్వత రక్షా కవచం/ మంచు శిఖరం పై మంటలై నిలిచిన వీరులు గుండెల్లో దేశభక్తి జెండా ఎగిరింది తూటాల వర్షాన్ని చిరునవ్వులతో నిప్పు కెరటాలైఎదుర్కొన్నారు/ కార్గిల్ గెలుపు అమరవీరుల త్యాగాల విజయ దీపం వారిఅడుగుజాడల్లో ధైర్యం మొలిచింది ఈరోజు దేశమంతా భారత దేశ సైనికుల సాహసాలను గుర్తుపెట్టుకుంటూ దేశభక్తి హృదయాల పూలదండలతో మీకు నివాళి అర్పిస్తున్నారు/ ఎండనక,వాననక పగలు రాత్రి కంటికి కునుకు లేకుండా శ్రమిస్తూ పాక్ శత్రువుల కుతంత్రాలను తిప్పి కొట్టి కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి విజయం చేకూర్చిన మీకందరికీ మా కన్నీటి నివాళి/ 1999 మే 3వ తేదీన కార్గిల్ జిల్లాలోకి పాక్ చొరబాట్లతో యుద్ధం నియంత్రణ లేక వెంట పాకిస్తాన్ బలగాలు కుట్రలను తిప్పి కొట్టి సైన్యం సింహాలైముందుకు విజృంభించింది/ నిప్పు రవ్వలుగా మారి ఉప్పొంగే సముద్రమై శత్రువుల గుండెల్లో తుపాకీ తూటాల వర్షం కురిపించి విజయం సాధించిన అమర జవాన్లకు జోహార్లు జోహార్లు/ కార్గిల్ యుద్ధం లో విరోచితంగా పోరాడి ప్రాణం కన్నా దేశం మిన్న అని రుజువు చేసిన భారత జవాన్లకు జోహార్లు/ రెండు నెలల పాటు జరిగిన యుద్ధం లో శత్రువులనుతరిమికొట్టిన భారత సైనికుల ధైర్య సాహసాలు అద్వితీయం అపూర్వం/ భారత సైనికులు మాతృభూమి రక్షణ కోసం జరిగిన యుద్ధం లో 527 మంది అమరులయ్యారు ఆ అమరవీరులకు నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు/ ప్రధాని భారతరత్న వాజ్ పాయ్ 'విజయ్ దివస్' అని నామకరణం చేయడం వారి దేశభక్తికిచ్చిన అత్యంత గౌరవం అమర వీరుల జవానులారా కార్గిల్ విజయోత్సవ ఇరవై సంవత్సరాల నాడు నా కన్నీటి అక్షర నివాళి.. భారత్ మతాకి జై భారత్ మాతా కి జై జై జవాన్... జై హింద్... నడకకవి అక్షర ప్రవీణ నల్లా నరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

# నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

### వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన తుగ్గలి నాగేంద్ర......



తుగ్గలి, జూలై 26ఆరుణభూమి న్యూస్ :కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోమవారం నుంచి ప్రారంభమయ్యే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం తుగ్గలిలో మాజీ జెడ్పీటీసీ కె. వరలక్ష్మితో కలిసి వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్, మండల టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కే. విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, మాజీ సర్పంచులు రామాంజనేయులు, రవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలలో అల్లర్లు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన....సీఐ ఇంతియాజ్ భాష.



(డోన్ ప్రతినిధి జులై 26 ఆరుణభూమి న్యూస్ : డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం వీక్లీ కౌన్సెలింగ్ లో భాగంగా పట్టణంలో ఉన్న రౌడీ షీటర్లుకు సీఐ ఇంతియాజ్ భాష,కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. పట్టణంలో రౌడీ షీటర్లు అందరూ సత్ప్రవర్తనతో జీవనం కొనసాగించాలని, రౌడీ షీటర్లు ఏదైనా నేరము లో పాల్గొనడం,శాంతి భద్రతలకు విఘాతం కల్గించడం చేస్తే చట్ట పరమైన పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని సీఐ హెచ్చరించారు. డోన్ పట్టణంలో త్వరలో రాబోవు మున్సిపల్, పంచాయతీ , మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలలో మీ పైన గట్టి నిఘా ఉంచుతామని ఎటువంటి అల్లర్లు, గొడవలు చేస్తే అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న న్యూక్లియస్ జూనియర్ కళాశాల

### తల్లిదండ్రుల సహకారంతో, అధ్యాపకుల కృషితోనే విద్యార్థుల విజయాలన్న కళాశాల యాజమాన్యం

నంద్యాల ప్రతినిధి,జులై 25, ఆరుణభూమి న్యూస్ : నంద్యాల జిల్లాలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, నీట్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థగా న్యూక్లియస్ జూనియర్ కాలేజ్ నిలుస్తోందని కళాశాల యాజమాన్యం తెలియజేశారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని. జేఈఈ మెయిన్స్‌లో ఎం. మౌనిక 720 మార్కులకు 561, కె. నిశ్రాంత్ కుమార్ 526, సి. సునందిత 486, కె.భరత్ 457 మార్కులు సాధించి కళాశాలకు పేరు తీసుకొచ్చారని. అదేవిధంగా పలువురు విద్యార్థులు ఐఐటీ ధారవాడ్, ఎన్ఐటీ అగర్తలా, ఐఐఐటీ కొట్టాయం తదితర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచారని.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, క్రమశిక్షణ, నిరంతర పరీక్షలు, వ్యక్తిగత శ్రద్ధ, ప్రత్యేక శిక్షణతో విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాలకు తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల కృషి ప్రధాన కారణమని తెలిపారు. విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఐఐటీ, నీట్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల యాజమాన్యం కోరింది.


CHANDU RK NEWS యువతరం

మీ ఆరోగ్యం... మీ బాధ్యత

https://www.epaper.yuvatharam.in/ | 26 Jul, 2026

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి









వి.కోట, జులై 26 ఆరుణభూమి న్యూస్ : వికోట మండలం నుండి 45 మంది రజక నాయకులు, రజక కులస్థులు, మదనపల్లె లో జరగబోవు రజకుల రాజ సాధన కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. రజకుల ఐక్యత, రౌండ్ టేబుల్ సమావేశం -6 ఆదివారం మదనపల్లె లో భారీ ఎత్తున జరిగింది, దాదాపు 1000 మంది రజక నాయకులతో, రాష్ట్రవ్యాప్తంగా, రజక ముఖ్యనాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున పాల్గొని, రజకులను ఎస్.సి జాబితాలో చేర్చాలని ముక్తకంఠంతో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు షాజహాన్ భాష గారు పాల్గొన్నారు, కాగా కార్యక్రమంలో శాసన సభ్యులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# వైఎస్సార్సీపీ ఐటీ విభాగం రాష్ట్ర సెక్రటరీగా కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నియామకం. కాటసాని నాయకత్వానికి కృతజ్ఞతలు





కర్నూలు ప్రతినిధి జులై 26 ఆరుణభూమి న్యూస్ :ఓర్వకల్లు గ్రామానికి చెందిన కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం రాష్ట్ర సెక్రటరీగా నియమితులైన సందర్భంగా, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ని, వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వైఎస్సార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పార్టీ సిద్ధాంతాలను డిజిటల్ వేదికల ద్వారా మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, డి శంకర్ రెడ్డి , పాణ్యం నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షుడు శివకృష్ణారెడ్డి, గౌరి శివకృష్ణారెడ్డి , కే స్వామి రెడ్డి , టీ పురుషోత్తం రెడ్డి , టి కృష్ణారెడ్డి, సి నాగలింగేశ్వర్ రెడ్డి, జి గోవింద రెడ్డి, ఉస్మాన్ భాష , యోగేశ్వర్ రెడ్డి , అబ్రహాం, జల్ల ప్రవీణ్ , చంద్రా రెడ్డి , బషీర్ , కోటేశ్వర్ రెడ్డి , అల్ల స్వామి , మంజూరు , సి రాజమోహన్ రెడ్డి , జెల్ల కృష్ణ , కృపయ్య, గోపాల్ రెడ్డి , ఎల్లప్ప , స్వాములు , హరికృష్ణ , రాజు, రాజేష్ , శివ శంకర్ రెడ్డి, రొక్కం సుధాకర్ , భాస్కర్ రెడ్డి , నారాయణ రెడ్డి , రాజేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి , ఆర్కె రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , అయ్యప్ప రెడ్డి, క్రిస్టోఫర్ , కాజా, సాగర్ , మరియు ఓర్వకల్లు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 28న జరిగే వైఎస్సార్‌సీపీ విద్యార్థి యువత ర్యాలీని విజయవంతం చేయాలి



కర్నూలు ప్రతినిధి జూలై 26 ఆరుణభూమి న్యూస్ :జూలై 28న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి--యువత ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం కర్నూలు నగరంలోని ఎస్వి కాంప్లెక్స్ రెండో అంతస్తులో ఉన్న కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో ర్యాలీ పోస్టర్‌ను సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, కర్నూలు జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షులు ప్రశాంత్, పాణ్యం యువజన విభాగం అధ్యక్షులు దుర్గ ప్రసాద్, స్టూడెంట్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మని రెడ్డి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి మధు మోహన్ రెడ్డి, రాష్ట్ర స్టూడెంట్ వింగ్ అధికార ప్రతినిధి గౌతమ్, రాష్ట్ర స్టూడెంట్ వింగ్ కార్యదర్శి సాయి, నగర స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు అన్సూర్ భాష, పాణ్యం స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు సంతోష్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి జగదీశ్ రెడ్డి, అలాగే యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం 27-07-2026

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.





కర్నూలు ప్రతినిధి జులై 26 ఆరుణభూమి న్యూస్ : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## నేడు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం' ప్రారంభం



తుగ్గలి, జులై 26ఆరుణభూమి న్యూస్ : ఎమ్మెల్యే కే శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని రాతన గ్రామంలో సోమవారం ఉదయం 9 గంటలకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలిపారు. బూతు ఇంచార్జ్ లు, కో ఇన్చార్జిలు, యూనిటీ క్లస్టర్లు, గ్రామ, మండల, తాలూకా, జిల్లా, రాష్ట్ర నాయకులు తప్పనిసరిగా కార్యక్రమాన్నికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

నంద్యాల ప్రతినిధి,జులై 26, యువతరం న్యూస్:- నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలంలోని బి కోడూరు గ్రామంలోని కేసీ కెనాల్ కట్ట దగ్గర దూదేకుల నాగరాజు మరో 5 మంది పేకాట ఆడుతుండగా ఆదివారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎస్సై జగన్మోహన్ బృందం ఆధ్వర్యంలో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు 3710 రూపాయలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలియజేశారు.

## ఈ నెల 27న జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ



నంద్యాలb ప్రతినిధి జూలై 26 ఆరుణభూమి న్యూస్ : జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ నెల 27వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా కార్యక్రమంలో సమర్పించవచ్చని, అలాగే ఎవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# అవినీతి రాజకీయ నాయకులు అవినీతి అధికారులు దేశాభివృద్ధికి అతిపెద్ద శాపం

యువత, విద్యార్థులు, మేధావులు రాజకీయాల్లోకి రావాలి.

ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది కె. బలరాం పిలుపు.



కర్నూలు ప్రతినిధి జూలై 26 ఆరుణభూమి న్యూస్ : భారతదేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా గుర్తింపు పొందుతున్నప్పటికీ, దేశ ప్రగతికి ప్రధాన ఆటంకంగా అవినీతి కొనసాగుతోందని ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది కె. బలరాం పేర్కొన్నారు. అవినీతి రాజకీయ నాయకులు, అవినీతి అధికారులు ప్రజల హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కేటాయించిన నిధులు మధ్యలోనే దుర్వినియోగం కావడం వల్ల రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీటి పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నాణ్యత కోల్పోతున్నాయని లేదా అసంపూర్తిగా మిగిలిపోతున్నాయని తెలిపారు. అవినీతి కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతోందని, ప్రజా ధనం కొద్దిమంది స్వార్థపరుల చేతుల్లోకి వెళ్లిపోతోందని పేర్కొన్నారు. దీనివల్ల నిరుద్యోగం, పేదరికం, సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని, ప్రతిభ కంటే లంచానికి ప్రాధాన్యం లభించడం వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని అన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజల నమ్మకం తగ్గిపోవడంతో పాటు పెట్టుబడులు తగ్గి దేశ ఆర్థికాభివృద్ధి మందగిస్తోందని, చట్టపాలన బలహీనపడి ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని తెలిపారు. అవినీతి నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా లంచం ఇవ్వకుండా అవినీతిని ధైర్యంగా ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు నైతిక విలువలను పాటిస్తూ ప్రజాసేవను ధ్యేయంగా తీసుకోవాలని, అధికారులు చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా దేశ భవిష్యత్తు కోసం యువత, విద్యార్థులు, మేధావులు పెద్దఎత్తున రాజకీయాల్లోకి రావాలని కె. బలరాం పిలుపునిచ్చారు. నిజాయితీ, పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా ఉన్న నాయకత్వమే దేశానికి అవసరమని అన్నారు. అవినీతి ద్వారా అక్రమంగా సంపాదించిన రాజకీయ నాయకులు, అవినీతి అధికారుల అక్రమ ఆస్తులను చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుని, ఆ నిధులను ప్రజలకు మెరుగైన రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి, సాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. "అవినీతిని సహించడం కూడా అవినీతిని ప్రోత్సహించినట్టే. నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీ తనంతో కూడిన సమాజ నిర్మాణమే భారతదేశ అభివృద్ధికి నిజమైన మార్గం" అని కె. బలరాం పేర్కొన్నారు.

## కాసేపల్లి టోల్ ప్లాజా వద్ద కట్టుదిట్టమైన పోలీసు తనిఖీలు..!!


రహదారి నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచన



పెద్దవడుగూరు, జూలై 26 : ఆరుణభూమి న్యూస్ : మండల పరిధిలోని కాసేపల్లి టోల్ ప్లాజా వద్ద ఆదివారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, బీమా, ఆర్‌సీ బుక్ తదితర ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ రెడ్డి, ఎస్ఐ రాఘవేంద్రప్ప మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని రకాల ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టులు ధరించాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముళ్ల కంపలను తొలగించండి

ప్రమాదపుటంచున ప్రయాణం





వెల్దుర్తి జులై 26 ఆరుణభూమి న్యూస్ :వెల్దుర్తి మండలం నుండి బేతంచెర్ల వైపు ప్రతిరోజు దాదాపు వివిధ రకాల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ముఖ్యంగా వెల్దుర్తి మండలం లోని సర్ప రాజపురం సమీపంలో మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా ముల్లకంపలు దట్టంగా పెరిగి రోడ్డు ఆక్రమించాయి. దీంతో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కాన రాకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని వాహనదారులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ముళ్ళ కంపలు రోడ్డును ఆక్రమించిన సంబంధిత అధికారులు ఎవరు కూడా పట్టించుకోకపోవడం శోచనీయం. నేటికైనా సంబంధిత అధికారులు కల్పించుకొని రోడ్డును ఆక్రమించిన ముళ్ళకంపలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## గుత్తి కోటలోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంట నరహరి

బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు



గుత్తి, జూలై 26 : ఆరుణభూమి న్యూస్ :అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని చారిత్రాత్మక గుత్తి కోటలో వెలసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాలు భక్తుల కోలాహలంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంట నరహరి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనం సమర్పించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు గంట నరహరికి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గంట నరహరి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి మహిమ అపారమైందని, ప్రతి సంవత్సరం జరిగే బోనాల ఉత్సవాలు భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ అమ్మవారి కటాక్షంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కర్నూలు జిల్లాలో ఘనంగా క్రెడాయ్ 6వ సభ్యుల కమిటీ సమావేశం



వెల్దుర్తి జులై 26 ఆరుణభూమి న్యూస్ :కర్నూలు సమీపంలోని వెల్దుర్తి సమీపంలో గల అమెజాన్ రిసార్ట్‌లో నిర్వహించిన క్రెడాయ్ 6వ సభ్యుల కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ క్రెడాయ్ రాష్ట్ర అధ్యక్షులు బయ్యన్న శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాంబాబు, రాష్ట్ర ఖజాంచి గోపీనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కర్నూలు క్రెడాయ్ అధ్యక్షులు సురేష్ రెడ్డి, చైర్మన్ గోరంట్ల రమణ, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డితో పాటు జిల్లాలోని క్రెడాయ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధి, నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రభుత్వ విధానాలు, సభ్యుల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బయ్యన్న శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణ రంగ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులకు అనుకూల విధానాలు నిర్మాణ రంగానికి మరింత ఊతమిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాంబాబు మాట్లాడుతూ, క్రెడాయ్ సభ్యులు నాణ్యత, పారదర్శకత మరియు వినియోగదారుల విశ్వాసాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో నిర్మాణ రంగం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఖజాంచి గోపీనాథ్ మాట్లాడుతూ, క్రెడాయ్ సభ్యుల ఐక్యతే సంస్థకు బలమని, సభ్యుల సంక్షేమంతో పాటు రియల్ ఎస్టేట్ రంగ ప్రగతికి క్రెడాయ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. కర్నూలు క్రెడాయ్ అధ్యక్షులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో సభ్యుల భాగస్వామ్యంతో నిర్మాణ రంగ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశం క్రెడాయ్ సభ్యుల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడంతో పాటు, రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం--క్రెడాయ్ సమన్వయాన్ని మరింత బలోపేతం చేసిన సమావేశంగా నిలిచింది.

## రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎలోన్ మస్క్.. ఇందులో ఎవరికి ఎక్కువ సంపద ఉంది?



పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్త్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్‌లో 5 మిలియన్ల.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సంబంధించి వార్తల్లో నిలిచారు. ఇంతలో ఎలోన్ మస్క్ ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. అందుకే మీరు వ్లాదిమిర్ పుతిన్ ధనవంతుడా లేక టెస్లా యజమాని ఎలోన్ మస్క్ అనే డౌట్ రావచ్చు. ఎవరి దగ్గర ఎక్కువ సంపద ఉందో తెలుసుకుందాం.

### ఎలోన్ మస్క్ సంపద

ముందుగా ఎలోన్ మస్క్ సంపద గురించి తెలుసుకుందాం. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. ఎలోన్ మస్క్ నికర ఆస్తుల విలువ దాదాపు %వి%500 బిలియన్లు (సుమారు రూ. 45 లక్షల కోట్లు). టెస్లాతో సహా ఏడు కంపెనీలకు ఎలోన్ మస్క్ సహ వ్యవస్థాపకుడు. టెస్లాతో పాటు మస్క్ రాకెట్ తయారీ సంస్థ స్పేస్‌ఎక్స్‌ను కూడా కలిగి ఉన్నారు. ఆయన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ వ్యవస్థాపకుడు. నికర విలువ పరంగా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. అయితే పుతిన్ అపారమైన సంపద కలిగి ఉన్నారని, ఆయన కంటే కూడా ధనవంతుడని మస్క్ స్వయంగా చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే పుతిన్ ఎంత సంపద కలిగి ఉన్నారో తెలుసుకుందాం. ది వీక్ ప్రకారం.. రష్యన్ అధ్యక్షుడి వార్షిక ఆదాయం కేవలం %వి%140,000 (సుమారు రూ.12.6 మిలియన్లు). అతని ఆస్తులలో 800 చదరపు అడుగుల చిన్న అపార్ట్‌మెంట్, ఒక ట్రైలర్, మూడు కార్లు ఉన్నాయి. అయితే, కథ మరొక వైపు చాలా దిగ్భ్రాంతికరంగా ఉంది. ఆర్థిక దిగ్గజం, రష్యాలో ప్రధాన పెట్టుబడిదారుడు బిల్ బ్రౌడర్ పుతిన్ నిజమైన నికర ఆస్తుల విలువ దాదాపు %వి%200 బిలియన్లు (సుమారు రూ.18,000 బిలియన్లు) ఉండవచ్చని పేర్కొన్నారు. బ్రౌడర్ ప్రకారం.. 2003లో రష్యన్ బిలియనీర్ మిఖాయిల్ ఖోడోర్కోవ్స్కీ జైలు పాలైనప్పుడు పుతిన్ అపారమైన సంపద పేరుకుపోవడం ప్రారంభమైంది.

### 7 వేల కార్ల యజమాని:

పుతిన్ సంపద గురించి రాజకీయ విమర్శకుడు బోరిస్ నెమ్త్సోవ్ మాట్లాడుతూ.. పుతిన్ వద్ద 7,000 కార్లు, 43 విమానాలు, 15 హెలికాప్టర్లు ఉన్నాయని, వాటిలో ఒక లగ్జరీ ప్రైవేట్ జెట్ కూడా ఉందని పేర్కొన్నారు. పుతిన్ ప్రైవేట్ జెట్‌లో 5 మిలియన్ల రూపాయల విలువైన బంగారు టాయిలెట్ ఉందని చెబుతారు. ఇంకా పుతిన్ ఖరీదైన గడియారాల సంపదను కూడా కలిగి ఉన్నారు. అతని గడియారాల సేకరణ విలువ 50 మిలియన్ రూపాయలు. పుతిన్ వద్ద 7 బిలియన్ రూపాయల విలువైన సూపర్‌యాచ్ట్ ఉంది. అయితే ఎక్కువగా చర్చలో ఉన్న ఆస్తి నల్ల సముద్రం తీరంలో ఉన్న పుతిన్ రహస్య భవనం. దీని విలువ 100 బిలియన్ రూపాయలు అని నివేదికలు చెబుతున్నాయి.

## వారిని గుర్తించాం.. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్‌పై కేంద్రం కీలక ప్రకటన..!



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలు మరచిపోయిన డబ్బును వారికి తిరిగి ఇవ్వవచ్చని తెలియజేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు. వారు చేయాల్సిందల్లా దానిని గుర్తించడం. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా అవగాహనను వ్యాపింపజేస్తుంది. అలాగే బ్యాంకులు, బీమా లేదా.. భారతదేశంలో లక్షలాది మంది ప్రజలు క్లెయిమ్ చేయని డిపాజిట్స్ ఎన్నో ఉన్నాయి. ఇప్పటికే ఆ డబ్బులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. క్లెయిమ్ చేయని డిపాజిట్స్‌ను కూడా వారి కుటుంబాలు తెలుసుకోలేకపోయాయి.వారి కుటుంబాలు కూడా వాటిని తెలుసుకోలేరు. పాత బ్యాంకు ఖాతాలు, మరచిపోయిన లు, మూసివేసిన ఖాతాలు, మెచ్యూరిటీ డిపాజిట్లు, పాత షేర్లు కలిపి, బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో క్లెయిమ్ చేయని మొత్తం సుమారు 67,000 కోట్లు (సుమారు 67 బిలియన్లు). కానీ ఇప్పుడు ప్రభుత్వం, ఆర్బీఐ ఈ క్లెయిమ్ చేయని మొత్తాన్ని దాని నిజమైన యజమానులకు తిరిగి ఇవ్వడానికి ఒక ప్రధాన ప్రచారాన్ని ప్రారంభించాయి.

# ఎఫ్‌బీలో ఇక లోకల్




ప్రపంచంలో ఏం జరుగుతున్నది? అనే ఆసక్తి కంటే.. మన చుట్టూ ఏం అవుతున్నదో తెలుసుకోవడానికే ఎక్కువ ఆసక్తి చూపిస్తాం. అందుకే 'లోకల్' ఈవెంట్స్‌కి అంత ప్రాధాన్యం ఇస్తున్నాయి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్. ప్రాంతీయ వార్తలతో కొన్ని యాప్‌లే అందుబాటులోకి వచ్చాయంటే లోకల్ పవర్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఫేస్‌బుక్ కూడా మరో అడుగు ముందుకేసి ప్రత్యేకంగా 'లోకల్ ట్యాబ్'ని పరిచయం చేసేందుకు సిద్ధం అవుతున్నది. ట్యాబ్‌లో మనం ఉన్న ప్రాంతంలో చోటు చేసుకునే ఈవెంట్స్, ఇతర ముఖ్యమైన అప్‌డేట్స్ అన్నిటినీ చూపిస్తుంది. ప్రముఖమైన గ్రూప్స్, ముఖ్యమైన నాయకులు, బిజినెస్ అప్‌డేట్స్, అమ్మకాలకు సంబంధించిన వివరాల్ని చూడొచ్చు. రాబోయే వారంలో ఏవైనా ఈవెంట్స్ ఉంటే అలెర్ట్స్ కూడా వస్తాయి. దీంతో ఈ 'లోకల్ ట్యాబ్'తో మీరున్న ప్రాంతంలో ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోవచ్చు. మరో విషయం ఏంటంటే.. ఫేస్‌బుక్ 'ఎక్స్‌ప్లోర్ ట్యాబ్' పేరుతో మరోటి రానుంది. దాంట్లో మీ ఆసక్తుల మేరకే కంటెంట్ కనిపించేలా ఏర్పాటు చేస్తున్నారు. అంతే.. మీరు ఫేస్‌బుక్‌లో ఎలాంటి కంటెంట్ చూస్తున్నారు అనే ట్రాకింగ్ ఆధారంగా ఈ ఎక్స్‌ప్లోర్ ట్యాబ్ పనిచేస్తుంది. యూజర్ సెంట్రిక్‌గా కావాల్సిన కంటెంట్ మాత్రమే అందించేలా ఏఐతో ముందుకొస్తున్నది ఫేస్‌బుక్. అలాగే, వీడియోలను కూడా నచ్చినట్టుగా చూసేందుకు 'వీడియో ట్యాబ్' రానుంది. వీడియో నిడివి ఆధారంగా ఒకే ట్యాబ్‌లో అన్నిటినీ ఆర్గనైజ్ చేసుకోవచ్చు.

## రోజంతా స్మార్ట్‌ఫోన్‌తోనే సావాసం చేస్తున్నారా జర జాగ్రత్త



నేటితరం 'సెల్'లో చిక్కుకు పోతున్నది. రోజంతా స్మార్ట్‌ఫోన్‌తోనే సావాసం చేస్తున్నది. పగలూరాత్రీ తెరకే అంకితమైపోతున్నది. ఇలా అతిగా ఫోన్‌ను వాడటం.. పిల్లల కమ్యూనికేషన్ సామర్థ్యాలను దెబ్బతీస్తుందనీ, వారిలో మాట్లాడే నైపుణ్యంతోపాటు వినికిడి శక్తికి ఆటంకం కలిగిస్తుందని ఓ పరిశోధనలో తేలింది. పిల్లల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఇంగ్లండ్‌లోని కమిషన్ ఫర్ ఒరాసీ ఎడ్యుకేషన్ ఇటీవల ఓ సర్వే చేసింది. 1,007 మందితో పోల్ నిర్వహించి.. పలు విస్తుగొలిపే విషయాలను వెల్లడించింది. స్మార్ట్‌ఫోన్‌ను ఎక్కువగా వాడే పిల్లల్లో జ్ఞాపకశక్తి తగ్గడం గుర్తించినట్లు సర్వేలో తేలింది. బాల్యంలో పిల్లల మెదడు ఎక్కువ అభివృద్ధి చెందుతుందనీ, ఈ సమయంలో మొబైల్ వాడటం వారి మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుందని పరిశోధకులు చెబుతున్నారు. కొత్తగా మాటలు నేర్చుకునేవారితోపాటు ఇప్పటికే సమర్థంగా కమ్యూనికేట్ చేసే పిల్లల సామర్థ్యాన్ని కూడా స్మార్ట్‌ఫోన్‌లు దెబ్బతీస్తున్నాయని వారు వెల్లడించారు. ఈ పరిణామాలు భవిష్యత్ యువతలో నైపుణ్యాలను దెబ్బతీసే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే, పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలుగా కాకుండా, ప్రారంభ దశలోనే అడ్డుకోవాలనీ, చదువు ప్రాధాన్యాన్ని వారికి తెలియజేయాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. పిల్లలు తమ ఆలోచనలను వ్యక్తీకరించడం, అర్థవంతమైన చర్చలలో పాల్గొనడాన్ని ప్రోత్సహించాలని చెబుతున్నారు.

# 'డిమెన్షియా'ను ఢీ కొడదాం



మారుతున్న జీవనశైలి.. మహిళలను డిమెన్షియా బారిన పడదోస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా డిమెన్షియా బాధితుల సంఖ్య పెరగడం.. ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో.. 60 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారిలో 5 నుంచి 8శాతం మంది డిమెన్షియాతో బాధపడుతున్నారని తేలింది. 85 ఏండ్లు పైబడిన వారిలో ఈ సమస్య 30 నుంచి 50 శాతం వరకూ కనిపిస్తున్నది. ఆసక్తికరంగా.. అల్జీమర్స్‌తో బాధపడుతున్న వారిలో దాదాపు మూడింట రెండొంతుల మంది మహిళలు.. డిమెన్షియా వల్ల ప్రభావితం అవుతున్నారని సర్వే వెల్లడించింది. హార్మోన్ మార్పులు: మెనోపాజ్ దశకు చేరుకున్న మహిళల్లో ఈస్ట్రోజెన్, న్యూరోప్రొటెక్టివ్ లాంటి హార్మోన్‌లు క్షీణించడం ప్రారంభమవుతుంది. ఇది మహిళల్లో జ్ఞాపకశక్తి తగ్గడానికి కారణం అవుతున్నది. ఈస్ట్రోజెన్ హార్మోన్.. మెదడు కణాలను రక్షించడంలో సాయపడుతుందనీ, కణాల మధ్య కమ్యూనికేషన్‌కు ఉపయోగపడుతుందనీ పలు అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి, ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గే మహిళల్లో చిత్తవైకల్యం పెరిగే అవకాశం ఉన్నది. ఆరోగ్య పరిస్థితులు: ఆటో ఇమ్యూన్ వ్యాధులు, మానసిక సమస్యలు కూడా చిత్తవైకల్యానికి దారితీసేవే! డిప్రెషన్ కూడా డిమెన్షియా ప్రమాదాన్ని పెంచుతాయి. మార్పులతోనే సాధ్యం.. మెదడు ఆరోగ్యాన్ని పెంచడంతోపాటు డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించడానికి జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం అనివార్యం అంటున్నారు నిపుణులు.

**ఆరోగ్యకరమైన ఆహారం:** ఆహారంలో ఆకు కూరలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తోపాటు తృణధాన్యాలు ఉండేలా చూసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు వీలైనంత దూరంగా ఉండాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను తరచుగా తీసుకుంటే.. మెదడు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

**సరైన నిద్ర:** పడుకున్న సమయంలోనే మెదడుకు కాస్తంత విశ్రాంతి దొరుకుతుంది. నిద్ర లేకపోవడం జ్ఞాపకశక్తిని కోల్పోయేలా చేస్తుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన ఓ పరిశోధనలో తేలింది. కాబట్టి.. మెదడు చురుగ్గా ఉండాలంటే.. కంటినిండా నిద్ర పోవాల్సిందే!

**వ్యాయామం:** రోజూ వ్యాయామం.. మెదడును నిత్యనూతనంగా ఉంచుతుంది. వ్యాయామంతో మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. తగిన స్థాయిలో ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. కొన్ని రకాల వ్యాయామాల వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. అందుకే, వారంలో కనీసం 150 నిమిషాలైనా వ్యాయామం చేయాలి.

**ఒత్తిడికి చెక్:** పని భారం, కుటుంబ సమస్యలతో ఒత్తిడికి గురవడం కూడా డిమెన్షియాకు కారణమే! ఒత్తిడి వల్ల మెదడులో 'కార్టిసాల్' అనే హార్మోన్ స్థాయులు పెరిగి.. మెదడు ఆరోగ్యానికి చేటుచేస్తాయి. దీర్ఘకాలంలో మెదడు కణాలను కూడా దెబ్బతీస్తాయి. కాబట్టి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి నిత్యం యోగా, ధ్యానం వంటివి అలవాటు చేసుకోవాలి.

# మనం జీవితంలో సక్సెస్ సాధించాలంటే ఈ ప్రత్యేక లక్షణాలను అలవర్చుకోవాలట



ప్రతి ఒక్కరూ జీవితంలో సక్సెస్ కావాలని భావిస్తారు. కానీ అందరూ సక్సెస్ కాలేకపోతారు. ఎందుకంటే విజయం కోరుకున్నంత సులువుగా రాదు. అందుకోసం ఎంతో కృషి చేయాలి. ఎన్నో అలవాట్లు మార్చుకోవాలి. జీవితంలో విజయం సాధించిన చాలా మంది ఎన్నో కష్టాలు దాటి వచ్చిన వారే ఉంటారు. కష్టాలను ఇష్టాలుగా స్వీకరించి ముందుకుసాగే వారే విజయాన్ని సొంతం చేసుకుంటారు. జీవితంలో సక్సెస్ రావాలంటే కష్టమైనా సరే కొన్ని మంచి లక్షణాలు అలవర్చుకోవాలి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఉదయం నిద్ర లేవడం

అందరికీ రోజులో ఉండేది 24 గంటలు మాత్రమే. అయితే ఆ సమయాన్ని ఎవరు ఎక్కువగా ఉపయోగించుకుంటే వాళ్లే విజయం సాధిస్తారు. అందుకోసం మొదట చేయాల్సింది ఉదయాన్నే నిద్ర లేవడం. ఉదయం 5 గంటలకే నిద్రలేవడం అలవాటు చేసుకుంటే రోజులో ఎంతో సమయం మిగులుతుంది.

### పుస్తకాలు చదవడం

విజయం సాధించే వారిలో ఉండే మరో మంచి లక్షణం పుస్తక పఠనం. ఇప్పుడు జీవితంలో గొప్ప స్థానంలో ఉన్న వాళ్లు అందరికీ కచ్చితంగా పుస్తకం చదివే అలవాటు ఉంటుంది. ముఖ్యంగా మోటివేషనల్‌కు సంబంధించిన పుస్తకాలు చదవడంవల్ల మనలో ప్రేరణ కలుగుతుంది. ఒక్కసారి పుస్తకం చదవడం అలవాటు చేసుకుంటే ఆ తర్వాత మీలో వచ్చే మార్పును మీరే స్పష్టంగా గమనిస్తారు.

### ఆరోగ్యాన్ని కాపాడుకోవడం

జీవితంలో అనుకున్నది సాధించాలంటే ముందుగా మన ఆరోగ్యం బాగుండాలి. కాబట్టి ఆరోగ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కచ్చితంగా ఉదయం లేవగానే వ్యాయామం చేయాలి. ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. రాత్రిళ్లు త్వరగా నిద్రపోవాలి. తక్కువ జబ్బులు పడేవారే ఎక్కువ పనిచేస్తారనే విషయాన్ని గుర్తించాలి.


### పాజిటివ్ థింకింగ్

మీరు ఏం సాధించదల్చుకున్నా ముందుగా దాని గురించి పాజిటివ్‌గా ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. పాజిటివ్ ఆలోచనలతో ఉండే వారితో మాత్రమే స్నేహం చేయాలి. కొందరు నిత్యం నెగెటివ్ కామెంట్స్‌తో విసిగిస్తుంటారు. అలాంటి వారితో స్నేహం చేస్తే మీరు కూడా నెగిటివ్‌గానే ఆలోచిస్తారు. కాబట్టి విజయానికి అడ్డంకిగా మారుతుంది.

### వాదనలకు దూరంగా

అనవసరపు వాదనలకు దిగడంవల్ల మనసులో చికాకు కలుగుతుంది. అక్కరకురాని ఆలోచనలతో సమయం వృథా అవుతుంది. కాబట్టి జీవితంలో విజయం సాధించాలంటే ఇతరులతో వాదనలకు దూరంగా ఉండటం ఉత్తమం. విజయం కోసం తపించేవాళ్లు వీలైనంత తక్కువగా వాదిస్తుంటారు. ఎదుటివాళ్ల మాటలు వాదించే పరిస్థితి తెచ్చినా వాదనలకు దూరంగా ఉంటారు.

# సోషల్ లైఫ్‌లో డాక్టరేట్ పొందాలంటే



డ్యూయల్ సిమ్ ఫోన్లే కాదు.. డబుల్.. ట్రిబుల్ సోషల్ మీడియా అకౌంట్‌లు.. వాడేస్తున్నారు. టైమ్ దొరికితే చాలు%ొ% స్వైప్ చేస్తూనే ఉంటారు.. లైక్‌లు కొడుతూనే ఉంటారు.. కామెంట్‌ల కంపోజింగ్ చూస్తే కళ్లు తిరగాల్సిందే.. అట్లుంటది మనోళ్ల సోషల్ మీడియా వాడకం. కానీ, ఎప్పుడో.. ఎక్కడినుంచో.. సింపుల్‌గా '%ఎఱ%..' అంటూ ఓ మెసేజ్ వస్తుంది. దానికి మీరు రిట్కప్లై ఇస్తారు. అది మొదలు.. వర్చువల్ వరల్డ్‌లో ఓ యూటర్న్ వస్తుంది. అక్కడ ఆగిపోకుండా.. ముందుకు వెళ్లారంటే ఊహించని ట్విస్టులు ఎదురవుతాయి. వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయంటే..

తెలియని వ్యక్తి నుంచి వచ్చిన సందేశాన్ని.. సందేహించకుండా, స్పందిస్తే

అప్పటి వరకూ కష్టపడి కూడబెట్టుకున్న సంపాదన హరించుకుపోవచ్చు.

సిన్సియర్‌గా నిలబెట్టుకున్న మీ క్యారెక్టర్‌పై మచ్చ పడొచ్చు.

రాత్రి పగలు చదివి తెచ్చుకున్న ఉద్యోగం ఊడిపోవచ్చు.

ప్రాణంగా ప్రేమించే భార్య మిమ్మల్ని వదిలిపెట్టొచ్చు.

బెస్ట్ ఫ్రెండ్ శత్రువుగా మారొచ్చు.

ఏంటి? ఇంతలా భయపెట్టేస్తున్నారు!!' అని సందేహించొద్దు. ఇవే కాదు.. ఎంతో క్లిష్టమైన సమస్యలు సోషల్ లైఫ్‌లో చాలామందికి ఎదురవుతున్నాయి. తెలిసీ, తెలియక చేసిన చిన్నచిన్న తప్పిదాలు.. ఎన్నో సమస్యల్ని మోసుకొస్తున్నాయి. అందుకే సోషల్ మీడియాలో ఠీవిగా, స్మార్ట్‌గా ముందుకు సాగాలంటే? ఇవిగో ఈ చిట్కాల్ని ఫాలో అయిపోండి. అప్పుడు మీరు సోషల్ లైఫ్‌లో డాక్టరేట్ సాధించినట్టే! ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేయొద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి.

### ట్రోల్స్ పొంచి ఉన్నాయ్..

రియల్ కాదుగా.. వర్చువల్ లైఫే కదా అని ఏది కనిపిస్తే దానికి వెంటనే స్పందించొద్దు. వెనకా ముందు ఆలోచించాలి. కనిపించిన కంటెంట్‌కి సంబంధించిన పూర్వాపరాల్ని పరిశీలించాలి. ఒకవేళ ఏదైనా సున్నితమైన అంశంగా అనిపిస్తే.. అంతే సెన్సిటివ్‌గా స్పందించాలి. సోషల్ మీడియాలో అభిప్రాయాల్ని చెప్పడం ఓ ఆర్ట్‌గా భావించాలి. అంతేకాదు.. ఎవరైనా ఏదైనా పోస్ట్ పెడితే దానిపై స్పందించడం వరకూ ఒకేగానీ.. చర్చ జరపడం మానుకోవాలి. నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడేందుకు మీరు ఊతంగా మారొద్దు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్‌ని వ్యక్తిగతంగా స్వీకరించడం మానుకోవాలి. అప్పుడే నెగెటివ్ ఆలోచనలు రాకుండా ఉంటాయి. కంటెంట్ ఏదైనా మంచి తీసుకుని చెడును పక్కకు పెట్టాలి. నోరు జారితే ఎలా వెనక్కి తీసుకోలేమో.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కంటెంట్ కూడా అంతే! ఒక్కసారి పోస్ట్ చేశాక.. మన చేయి దాటి వెళ్లిపోతుంది. అందుకే రాసే భాషపైనే కాదు.. ఫొటోలు.. వీడియోలనూ నిశితంగా పరిశీలించి పోస్ట్ చేయండి. అప్పుడే మీరు ట్రోలర్స్ బారిన పడకుండా ఉంటారు.

### ఎక్కడ తగ్గాలో తెలియాలి

అభిప్రాయాల్ని పంచుకోవడానికే సోషల్ వీడియా వేదికల్ని ఎంచుకుంటాం. పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటాం. ఈ క్రమంలో కొన్నిసార్లు అర్థవంతమైన చర్చలు జరగొచ్చు. ఇంకొన్ని సార్లు గాలివాటంగా మారొచ్చు. అలాంటి సందర్భాల్లో చర్చ నుంచి తెలివిగా పక్కకు జరగడం మంచిది. మన వ్యూ పాయింట్స్‌ని బలం చెప్పాలి. మరో విషయం ఏంటంటే.. ఏదైనా అంశంపై అందరూ రెస్పాండ్ అవుతున్నారని మీరూ స్పందించొద్దు. మీకు తెలిస్తేనే దానిపై మాట్లాడండి. గుర్తుంచుకోండి.. మీ స్పందన మరో నలుగురిని ఆలోచింపజేసేలా ఉండాలి. అప్పుడే మీ ప్రొఫైల్‌కి ఫాలోవర్స్, ఫ్యాన్స్ పెరుగుతారు. ఇంకో విషయం ఏంటంటే.. మూడ్ బాగోకపోతే సోషల్ మీడియా వైపు వెళ్లకండి. డిప్రెషన్‌లో ఉన్నప్పుడు మీరు చేసే పోస్టులు భవిష్యత్తులో చిక్కులు తేవచ్చు.


### ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో జాగ్రత్త

ఇంట్లో ఫ్యామిలీ సభ్యుల్ని దాటుకుని సోషల్ మీడియా సభ్యుల్ని కూడగట్టుకుంటున్నాం. పేరు, ఫొటో, ప్రొఫైల్ తప్ప మరే ఇతర ప్రూఫ్‌లు లేకుండానే ఫ్రెండ్స్‌ను నెట్‌వర్క్‌గా పెట్టుకుంటున్నాం. రోజంతా ఎన్నో విషయాల్ని పోస్ట్ చేస్తూ పంచుకుంటున్నాం. ఈ క్రమంలోనే కొన్నిసార్లు వ్యక్తిగతమైనవి కూడా షేర్ చేసుకుంటుంటారు. వాటిని ఆసరాగా చేసుకుని జరుగుతున్న మోసాలు ఎన్నో. అందుకే ఈ ఆన్‌లైన్ ఎఫైర్స్‌ని మేనేజ్ చేయడానికి కొన్ని పరిధుల్ని నిర్ణయించుకోవాలి. ఎన్ని సమస్యలు వచ్చినా.. అయినవారితో పంచుకోవాలే తప్ప ఆన్‌లైన్ పరిచయస్తులతో షేర్ చేసుకోవద్దు. రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ చెప్పే హాయ్.. వర్చువల్‌గా వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ ఒకటి కాదని గుర్తుంచుకోండి. ఒంటరిగా అనిపిస్తే సోషల్ మీడియా వైపు చూడొద్దు.. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ దగ్గరికి వెళ్లండి. ఎందుకంటే.. ఒంటరిగా ఉన్నప్పుడు తప్పులు దొర్లే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో చేసే వీడియో చాట్‌లు, పోస్టు చేసే ఫొటోలు, మాట్లాడే కాల్స్.. మీతోపాటు మీ కుటుంబానికీ ఇబ్బందులు తెచ్చిపెట్టొచ్చు.

### కుటుంబమే కరెక్ట్

మనకు ఏ కష్టం వచ్చినా.. కళ్లు కుటుంబం వైపే చూడాలి. వారి నుంచే బలం పొందాలి. ఒకవేళ ఇప్పటికే ఆన్‌లైన్ ఎఫైర్స్‌తో సతమతం అవుతున్నట్లయితే.. ఫ్యామిలీ సపోర్ట్ తీసుకోండి. నిపుణుల్ని సంప్రదించి సలహాలు, సూచనల్ని పాటించండి. సోషల్ మీడియా అనేది మనలోని కళాత్మక ఆలోచనలు పంచుకునే వేదిక మాత్రమే! అంతేకానీ కంట్రోల్ లేని లైఫ్‌ని లీడ్ చేయడానికి అవకాశంగా దాన్ని ఎంచుకోవద్దు. ప్రొఫైల్‌ని క్రియేట్ చేసుకున్నప్పుడే పరిధుల్ని రాసుకోవాలి. జీవిత లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సోషల్ మీడియాని ఓ సోర్స్‌గా వాడుకోవాలి. విలువైన కంటెంట్‌ని క్రియేట్ చేయాలి. 'పవర్ ఆఫ్ డేటా' అనే ఫార్ములా మర్చిపోకుండా సోషల్ లైఫ్‌లో సక్సెస్‌ఫుల్‌గా ముందుకు సాగిపోవాలి.

## కడుపుబ్బరం కలవరపెడుతోందా
## ఈ చిన్న టిప్స్‌తో చక్కటి పరిష్కారం



ఉరుకులు పరుగుల జీవితంలో సమయానికి భోజనం చేయకపోవడం.. ఫాస్ట్‌ఫుడ్స్, బిర్యానీలు లాంటి మసాలా ఫుడ్స్ తరచూ తీసుకోవడం.. లాంటి కారణాలవల్ల అజీర్తి, గ్యాస్ ట్రబుల్, కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలతో ప్రాణాపాయం లేకున్నా తీవ్రంగా ఇబ్బంది పెడుతాయి. ఎంత ఇబ్బందిగా ఉంటుందో అనుభవించే వాళ్లకే తెలుస్తుంది. అయితే ఈ గ్యాస్ సమస్యను ఎలాంటి మందులు వాడకుండా వంటింట్లో ఉండే ఒక పదార్థంతో ఈజీగా తగ్గించుకోవచ్చు. మరి ఆ వంటింటి పదార్థం ఏదో.. దాంతో కలిగే ప్రయోజనాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. వంటింట్లో ఉండే పదార్థాల్లో ఒకటైన వాము జీర్ణ సమస్యలను తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. వాములో ఫైబర్, మినరల్స్, విటమిన్‌లు, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరిచే గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల స్రావానికి తోడ్పడుతాయి. అజీర్ణం కారణంగా వచ్చే అన్ని సమస్యలకు వాము చక్కటి పరిష్కారం చూపుతుంది. ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అర స్పూన్ వాములో చిటికెడు ఉప్పు కలిపి నమిలి మింగాలి. ఆ తర్వాత ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగాలి. లేదంటే పొయ్యి మీద గిన్నె పెట్టి దానిలో ఒక గ్లాసు నీళ్లు పోసి అర స్పూన్ వాము వేసి మరిగించాలి. ఇలా మరిగించిన ఈ నీటిని ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి గోరువెచ్చగా తాగాలి. ఇలా చేయడంవల్ల పొట్టలో ఉన్న గ్యాస్ మొత్తం బయటకు వెళ్లి పొట్ట క్లీన్ చేస్తుంది. అదేవిధంగా వాములో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దాంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి లాంటివి రాకుండా ఉంటాయి. శరీరంలో రక్త సరఫరా బాగా సాగి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అంతేగాక వాము కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. కాబట్టి తరచూ వామును ఏదో ఒక రూపంలో తీసుకునే ప్రయత్నం చేయాలి.

# కర్మాచరణే ఉత్తమోత్తమం

**నియతం కురు కర్మ త్వం కర్మజ్యాయో హ్యకర్మణః**
**శరీర యాత్రా2పి చ తే న ప్రసిద్ధ్యే ద కర్మణః!**



'అర్జునా! శాస్త్రం విధించిన కర్మలను విధిగా ఆచరించు. కర్మలను ఆచరించకుండుట జడత్వం. జడతకన్నా కర్మాచరణ ఉత్తమం. శరీర పోషణకైనా కర్మాచరణ అవసరం' అని చెబుతున్నాడు శ్రీకృష్ణ పరమాత్మ. అభిప్రాయాలేవీ లేకుండా జనించిన మనం, వయసుతోపాటు అభిప్రాయాలను, ఊహలను పెంచుకుంటూ అపరిమిత జీవితాన్ని పరిమితం చేసుకుంటాం. ప్రతి వ్యక్తి జీవితానికీ ఒక ప్రయోజనం ఉంటుంది. ప్రయోజన భరితమైన ఆలోచనలు ఉన్నతస్థితికి చేరేందుకు సహకరిస్తాయి. క్షత్రియుడిగా అర్జునుడి జీవన ప్రయోజనం ధర్మాన్ని నిలపడం. కానీ, వ్యామోహాత్ముడైన అర్జునుడు, వ్యవస్థ ప్రయోజనాన్ని పణంగా పెట్టి ప్రయోజన భంగకరమైన ఆలోచనలను చేస్తూ ట్లక్లైబ్యత్వాన్ని ఆశ్రయించాడు. మనసును, శరీరాన్ని ఏకోన్ముఖం చేసి పరిశ్రమించాల్సిన సమయంలో చాపల్యంతో నిర్దేశిత కర్మను చేయననడాన్ని మలినమైన భావనలకు ప్రతీకలుగా చెప్పుకోవాలి.

### శరీరం, మనసు, ఉపకరణం, ప్రక్రియ, అదృష్టం..

ఈ అయిదు వ్యక్తి చేసే కర్మల ఫలితాలకు కారణాలు అవుతాయి. మనమంతా 'నేను చేస్తున్నాను' అనే భావనతో, కర్మఫలితాలకు బాధ్యులం అవుతున్నాం. భౌతిక జీవితంలో గృహస్థుగా భార్యాపిల్లల పోషణ, కార్యాలయాలలో అప్పగించిన బాధ్యతలు శ్రద్ధగా నిర్వహించడం శాస్త్ర విహిత కర్మలు. సమాజం వ్యక్తికి జీవనాధారమై నిలుస్తుంది. కాబట్టి సామాజిక బాధ్యతను నిర్వహించడం కర్తవ్యం. అందుకే చేయవలసిన కర్మలను బంధాలుగా భావించడం తప్పవుతుంది. ఇతరుల శ్రమపై ఆధారపడి బతుకుతూ, తాము ఆధ్యాత్మిక జీవన సాధనకై, భౌతిక జీవితాన్ని సన్యసించామని చెప్పుకొంటూ కర్మలను ఆచరించక సోమరిగా బతుకులీడ్చే కర్మసన్యాసులకు భౌతిక జీవితమూ, ఆధ్యాత్మిక జీవితమూ రెండూ ఫలించవు. 'నేను చేస్తున్నాను' అనే భావన అహంకారంగా పరిణామం చెంది, మనలోని అభిప్రాయాలకు, ఇష్టాయిష్టాలకు ప్రతినిధిగా, జీవితం ఇలా ఉండాలని నిర్వచిస్తుంది. మలినమైన అభిప్రాయాల బంధనాలలో చిక్కుకున్న వ్యక్తిలోని సామర్థ్యం తగ్గిపోతుంది. అలాంటి బంధనాలు పిరికితనాన్ని ప్రసాదిస్తాయి. ధైర్యం జీవితాన్ని రసమయం చేస్తుంది. ధైర్యంలేని వ్యక్తి సత్యాన్ని ఆదరించలేడు. విజ్ఞతతో ఆలోచించే వ్యక్తి పరిమితులను దాటి దర్శించగలడు. 'నేను కార్య నిర్వహణలో ఉపకారణాన్ని' మాత్రమే అనే భావనతో నిర్దేశిత కర్మలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో, ఫలితాపేక్ష లేకుండా ఆచరిస్తే అది బంధనాల నుంచి నెమ్మదిగా విముక్తులను చేస్తుంది. శరీరం, మనసు, ఆత్మల సమ్మేళనమే జీవితం. శరీరానికి భయం, ఆకలి, భోగాలపై ఆసక్తి ఉంటుంది. మృత్యుభయం వల్ల ఆకలి కలుగుతుంది. ఆకలిని శాంతింపజేసుకునే ప్రయత్నంలో శరీరం భోగాలను కోరుకుంటుంది. కామాదులకు భోగేచ్ఛ కారణమవుతుంది. మనసుకు నిర్దిష్టమైన పనులు లేకపోయినా.

Aruna Bhumi Telugu Daily
RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం 27-07-2026

## ఎండిన తులసి మొక్కలను పడేస్తున్నారా ఇలా వాడండి



తులసి మొక్క ప్రతీ ఒక్కరి ఇంట్లో ఉండాల్సిన మొక్క. ఇది సంప్రదాయమైన మొక్క. తులసిలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేద పరంగా కూడా తులసిని ఉపయోగిస్తూ ఉంటారు. తులసి మొక్క నుంచి ఆక్సిజన్ రిలీజ్ అవుతూ ఉంటాయి. తులసిని ఎలా తీసుకున్నా కూడా శరీరానికి పోషకాలు అందుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఒక్కోవైపు తులిసి మొక్క అనేది ఎండిపోతూ ఉంటుంది. దీంతో చాలా మంది వీటిని తీసి పారేస్తూ ఉంటారు. అలా పడేయకుండా ఎండిపోయిన తులసి మొక్కను కూడా ఉపయోగించుకోవచ్చు. ఆరోగ్యాన్ని పెంచుకునేందుకు యూజ్ చేయవచ్చు. మరి అదెలాగో ఇప్పుడు చూద్దాం.

**తులసి ఆకులు:** ఎండిపోయిన తులసి ఆకుల్ని పడేయకుండా వాటిని చాలా రకాలుగా ఉపయోగించవచ్చు. ఎండిన తులసి ఆకుల్ని శుభ్రంగా కడిగి.. ఎండలో ఎండే దాకా మళ్లీ ఆరబెట్టండి. లేదంటే ఫ్యాన్ కింద అయినా ఆరబెట్టవచ్చు. ఆరిన తర్వాత వీటిని మిక్సీలో వేసి పౌడర్‌లా చేసుకోవాలి. ఈ పొడితో హెర్బల్ టీలు తయారు చేసుకోవచ్చు. మరుగుతున్న నీటిలో ఈ పొడి వేసి మరిగించి.. ఆ నీటిని తాగవచ్చు. తేనె కూడా మిక్స్ చేసుకోవచ్చు. ఈ టీ తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది బాగా పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు త్వరగా ఎటాక్ కాకుండా ఉంటాయి.

**ఎరువుగా:** మొక్క ఎండిపోతే పారేయకుండా దాన్ని ఇతర వాటికి ఎరువుగా ఉపయోగించవచ్చు. తులసి ఆకుల్ని వేరు చేసి చేతులతో బాగా నలపాలి. ఇప్పుడు ఈ పొడిని మీ ఇంట్లో పెంచుకునే మొక్కల మొదట్లో వేయండి. ఇలా వేయడం వల్ల భూమికి సారం అనేది పెరుగుతుంది. మొక్కలు బాగా గ్రోత్ అవుతాయి.

**కొత్త మొక్క:** ఎండి తులసి మొక్కల్లో ఉండే విత్తనాలను సేకరించి కొత్త మొక్క తయారు చేసుకోవచ్చు. ఎండిన మొక్క నుంచి తులసి విత్తనాలను వేరు చేసి.. అదే కుండీలో పక్కకు చల్లండి. నీరు పోస్తూ ఉండండి. ఇలా చేయడం వల్ల కొత్త తులసి మొక్కలు వస్తాయి. అదే విధంగా తులసి మొక్క కాండాలను పారేయకుండా ఎండలో చక్కగా ఆరబెట్టండి. అవి బాగా ఎండిన తర్వాత వాటిని ఓ కవర్‌లో పెట్టి.. హోమాలు, పూజలకు ఉపయోగించవచ్చు. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు బాధ్యత వహించదు.

## తెలంగాణలో విరబూసిన కుంకుమ పువ్వు




కుంకుమ పువ్వు ఒకరకమైన ఖరీదైన సుగంధ ద్రవ్యము. కుంకుమ పువ్వును ఇంగ్లీషులో శాఫ్రాన్ ఫ్రాన్ అంటారు. ఇది జాఫరాన్ అనే అరబిక్ పదం నుంచి వచ్చింది. అరబిక్‌లో జాఫరిన్ అంటే పసుపు అని అర్థం. కుంకుమ పువ్వు అందించే మొక్కలను ప్రత్యేకంగా పెంచుతారు. పువ్వు మధ్య ఉండే రేణువులను తీసి కుంకుమ పువ్వు తయారు చేస్తారు. ఒక కిలో కుంకుమపువ్వు తయారు చేయాలంటే కనీసం రెండు లక్షల పూలు అవసరమవుతాయి. అందుకే వీటి ధర చాలా అధికంగా ఉంటుంది. అందుకే దీనిని బంగారంలాగా తులాల లెక్కన సేల్ చేస్తారు. కుంకుమ పువ్వు రుచికి కొద్దిగా చేదుగా, తియ్యగా వుంటుంది. కుంకుమపువ్వు%ౌ% పేరు వినగానే కాశ్మీర్ గుర్తుకొస్తుంది. ఎందుకంటే మనదేశంలో ఇది కేవలం అక్కడ మాత్రమే పండుతుంది. కానీ నిజానికి దీని స్వస్థలం దక్షిణ ఐరోపా. అక్కడ నుంచే వివిధ దేశాలకు విస్తరించింది. గ్రీసు, స్పెయిన్, ఇరాక్, ఇటలీ, సిసిలీ, టర్కీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల్లో దీన్ని ఎక్కువగా పండిస్తారు. అయితే అన్నింటిలోకీ కాశ్మీరీ కేసర్ నాణ్యమైనది. మనదేశంలో ఉత్తరాది రాష్ట్రాల్లో దీనిని 'కేసర్' అంటారు. కుంకుమ పువ్వు పండాలి అంటే వాతావరణంలో అధిక తేమ అస్సలు ఉండకూడదు. మట్టి గుల్లగా ఉండాలి, అత్యధికంగా ప్రకృతిసిద్ధమైన ఎరువులు వాడాలి, వర్షపాతం తక్కువగా ఉండాలి. దుంప నాటిన రెండు నెలలకే పుష్పాలు పూస్తాయి. శీతాకాలం చివరలో కుంకుమ పువ్వు పంట కోతకు వస్తుంది.

## గులాబీ దళపతి ఎందుకు సైలెంట్ అయ్యారు జనంలోకి మాజీ సీఎం రాక అప్పుడేనా




కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానిది కీలక పాత్ర. ఆయన కీలకమైన విషయాల్లో మౌనంగా ఉంటారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటి..? అధికార పార్టీకి టైమ్ ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? అన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా సాగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ బయటకు రాలేదు. మధ్యలో ఒక్కసారి మాత్రం తెలంగాణ భవన్ లో సమావేశం ఏర్పాటు చేసి శాసనమండలి నేతగా మధుసూదనాచారిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇక ప్రజా సమస్యల విషయంలో, ప్రభుత్వం వ్యతిరేకతపై, ఇప్పటివరకు ఈ తెలంగాణలో హాట్ హాట్ గా ఉన్న హైడ్రా, మూసి పరివాహక బాధితులు, రైతులు, రుణమాఫీ ఇలా ఏ అంశం లోను కనీసం ప్రెస్ నోట్ కూడా విడుదల చేయలేదు. తెలంగాణలో ఎంత రచ్చ జరుగుతున్న ఆయన మాత్రం ఫామ్ హౌస్ కే పరిమితవయ్యారు. ఇందుకు కారణం కొత్తగా ఏర్పాట ప్రభుత్వానికి కనీసం ఏడాదైనా సమయం ఇవ్వాలని ఆయనే మొదట్లోనే చెప్పారు. పార్టీ నేతలు కూడా కేసీఆర్ బయటకు రావాలని ప్రజల తరపున నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నా ఆయన మాత్రం ప్రభుత్వం హనీమూన్ పీరియడ్ అయిపోయిన తర్వాతే ఆయన మాట్లాడతారు అంటూ చెప్పుకొచ్చారు. గత ఏడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ డిసెంబర్ తో ప్రభుత్వానికి వన్ ఇయర్ కంప్లీట్ అవుతుంది. దీంతో కెసిఆర్ ప్రజలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తున్నాయి. ఇప్పటికే పార్టీ చేపడుతున్న కార్యకలాపాల్లో కేసీఆర్ బ్యాక్ గ్రౌండ్ లో విహాత్మకంగా వ్యవహరిస్తున్న%ౌ% ఇకపై ఫ్రంట్ రోలో నిలబడబోతున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు. రైతుల సమస్యల నుంచి గ్రేటర్ హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతల వారికి ప్రతి అంశంపై కేసీఆర్ డిసెంబర్ లో స్పందించబోతున్నారు. కేవలం ప్రెస్ మీట్ కె పరిమితం కాకుండా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నారు. జిల్లా యాత్రలు కూడా చేయబోతున్నట్లు సమాచారం. డిసెంబర్లో కేసిఆర్ పూర్తి రాష్ట్రస్థాయి కమిటీతోపాటు, జిల్లా మండల కేంద్రాల్లోనూ పార్టీ కమిటీలను నియమిస్తారు. అనేక ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసి ఆయనే స్వయంగా పాల్గొనబోతున్నారు. ఒక ఏడాది కాలంగా కేసిఆర్ స్పీచ్ లను మిస్ అయిన తెలంగాణ ప్రజలకు ఇక డిసెంబర్‌లో ఫుల్ మీల్స్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

## మీ ధమనులు శుభ్రంగా ఉన్నాయా లేదా ఇలా నిర్ధారించుకోండి



గుండె మానవ శరీరంలో ముఖ్యమైన అవయవం. గుండె పనితీరును బట్టే మనిషి ఆయుష్షను నిర్ణయిస్తారు. నేటి కాలంలో గుండెకు రక్తం సరఫరా సరిగా లేక గుండె ఆగిపోవడం వల్ల సంభవిస్తున్న మరణాలే ఎక్కువ ఉంటున్నాయి. అసలు గుండెకు రక్తం సరఫరా కావడంలో ఆటంకాలు ఎందుకు ఏర్పడతాయి? దీని వెనుక ఉన్న కారణాలు ఏంటి? గుండెకు రక్తం సరఫరా చేసే ధమనులు శుభ్రంగా ఉన్నాయా లేదా ఎలా తెలుస్తుంది? తెలుసుకుంటే..

**ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉండాలంటే ఇలా చేయండి..!**

గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు ఇరుకైనప్పుడు లేదా అడ్డంకిగా మారినప్పుడు, కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని పిలవబడే హార్ట్ బ్లాకేజ్ సమస్య వస్తుంది. ఈ సమస్య ప్రధానంగా కొవ్వు నిల్వలు, కొలెస్ట్రాల్, ఇతర పదార్ధాల చేరడం వల్ల ధమని గోడలలో ఫలకాలు ఏర్పడతాయి. ఈ ఫలకాలు గట్టిపడటం, చీలిపోవడం వంటివి జరగడం వల్ల గుండె కండరాలకు రక్త ప్రసరణను తగ్గుతుంది. దీని వల్ల ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇలా ఏర్పడే సమస్యను ఆంజినా అని అంటారు. ఈ సమస్య ఉన్నవారిలో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.హార్ట్ బ్లాక్‌ను గుర్తించడం చాలా కష్టంగా ఉన్నప్పటికీ, కొన్ని లక్షణాల ద్వారా ధమనులలో అడ్డంకులు ఉన్నాయా లేదా అనే విషయం తెలుసుకోవచ్చు..

హార్ట్ బ్లాక్‌లను వాటి తీవ్రత ఆధారంగా వర్గీకరించవచ్చు. మూడు స్థాయిల అడ్డంకులు ఉన్నాయి..

కొలెస్ట్రాల్ పెరిగితే శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!

**ఫస్ట్-డిగ్రీ హార్ట్ బ్లాక్..**

ఇది మొదటి స్థాయి హార్ట్ బ్లాక్.. దీనికి ఎక్కువ వైద్య చికిత్స అవసరం ఉండకపోవచ్చు. రోగులు ఈ స్థాయిలో ఎటువంటి లక్షణాలు లేకుండా జీవితాన్ని గడపుతారు. ఇది %జుజ+%లో తెలుస్తుంది.

**సెకండ్-డిగ్రీ హార్ట్ బ్లాక్..**

ఇందులో విద్యుత్ సంకేతాలు గుండెలోని అన్ని గదులకు చేరవు. గుండె సాధారణ వేగంతో కొట్టుకోవడంలో సహాయపడటానికి పేస్‌మేకర్ అవసరం కావచ్చు.

**థర్డ్-డిగ్రీ హార్ట్ బ్లాక్..**

ఇందులో జఠరికలు, కర్ణిక మధ్య కమ్యూనికేషన్ ఉండదు. ఇది చాలా తీవ్రమైన స్థాయి. ఇది మెడికల్ ఎమర్జెన్సీగా కూడా మారవచ్చు.

జాగ్రత్త.. ఈ సమస్యలున్న వారు పసుపు పాలు తాగకూడదు..!

**హార్ట్ బ్లాకేజ్ రాకూడదంటే..**

జీవనశైలి మార్పుల ద్వారా గుండె ఆగిపోవడాన్ని నివారించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం, రోజంతా చురుగ్గా ఉండటం. బరువును నియంత్రణలో ఉంచుకోవడం వల్ల గుండె సంబంధ సమస్యలను అధిగమించవచ్చు.

## కపుల్స్ తక్కువ ధరతో సందర్శించడానికి బెస్ట్ దేశం థాయిలాండ్ మరోలోకానికి తలుపులు తెరచినట్లే




సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకూ దేశ విదేశాల్లో అందమైన ప్రదేశాలను సందర్శించాలని కోరుకుంటారు. అలా భారతీయులు విదేశాలకు వెళ్ళాలనుకుంటే థాయిలాండ్ బెస్ట్ ప్లేస్. తాజాగా ప్రముఖ నటి ఫ్యాషన్ డిజైనర్ షామా సికందర్ తన భాగస్వామితో కలిసి థాయిలాండ్‌లోని కొన్ని ప్రదేశాలను అన్వేషిస్తుంది. మీరు కూడా మీ భాగస్వామితో కలిసి విదేశాలలో సందర్శించడానికి వెళ్లాలనుకుంటే.. థాయిలాండ్ కూడా దీనికి ఉత్తమ ఎంపిక. ఇక్కడ మీరు మీ భాగస్వామితో కలిసి ఈ ప్రసిద్ధ స్థలాలను అన్వేషించవచ్చు. ఆ అందమైన ప్రదేశాల గురించి తెలుసుకుందాం ప్రముఖ భారతీయ నటి ఫ్యాషన్ డిజైనర్ షామా సికిందర్ ప్రస్తుతం తన భర్త జేమ్స్ మిల్లిరోన్‌తో కలిసి థాయిలాండ్‌లో విహారయాత్ర చేస్తోంది. తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ చిత్రంతో పాటు పచ్చని అడవిలో దాగి ఉన్న ఈ పురాతన దేవాలయం చియాంగ్ మాయిని కనుగొనడం మరొక కాలంలో వెళ్ళడానికి డోర్ తీసినట్లు అనిపిస్తుందనే క్యాప్షన్ ఆ పోస్ట్ కు జత చేసింది. మీరు కూడా తక్కువ ధరలో అందమైన థాయిలాండ్ టూర్ ను ఎంజాయ్ చేయవచ్చు. స్నేహితులతోనే కాదు మీ భాగస్వామితో కలిసి సందర్శించడానికి థాయిలాండ్ చాలా అందమైన ప్రదేశం. పెళ్లి తర్వాత విదేశాలకు వెళ్లాలనుకుంటే మీ బడ్జెట్‌లో థాయ్‌లాండ్‌కు వెళ్లేలా ప్లాన్ చేసుకోవచ్చు. ఈరోజు థాయ్‌లాండ్‌లోని కొన్ని ప్రత్యేక ప్రదేశాల గురించి ఇక్కడికి ఎక్కడికి ఎలా వెళ్లాలో పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఫుకెట్‌లో సందర్శించడానికి ప్రసిద్ధ ప్రదేశాలు బీచ్‌లో మీ భాగస్వామితో కొంత ప్రశాంతంగా గడపాలనుకుంటే ఫుకెట్‌లోని పటాంగ్ బీచ్‌కి వెళ్లవచ్చు. ఇక్కడి సహజ దృశ్యం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. అందమైన బీచ్‌లు, రోడ్లు, మార్కెట్‌లతో పాటు ఇక్కడ రుచికరమైన వంటకాలను కూడా ఆస్వాదించవచ్చు. అంతేకాదు మీరు సమీపంలోని స్థానిక దేవాలయాలను కూడా సందర్శించవచ్చు.ఫుకెట్‌లోని జేమ్స్ బాండ్ ద్వీపం థాయిలాండ్‌లోని ఫుకెట్ నగరానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫాంగ్ న్గా బేలో ఉంది. స్థానిక ప్రజలలో దీనిని కో తపు అని కూడా పిలుస్తారు. మీరు ఫుకెట్ నుండి స్పీడ్ బోట్ లేదా పెద్ద పడవ ద్వారా ఇక్కడకు చేరుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రదేశం సున్నపురాయి రాళ్లకు చాలా ప్రసిద్ధి చెందింది. ఇది ఆకుపచ్చ రంగులో భిన్నంగా కనిపిస్తుంది.చియాంగ్ మాయి మీరు థాయిలాండ్ లోని చియాంగ్ మాయి సందర్శనానికి బెస్ట్ ప్లేస్. ఇది థాయ్‌లాండ్‌లోని రెండవ అతిపెద్ద నగరం. గణేశ పుణ్యక్షేత్రం చియాంగ్ మాయి ఆర్కేడ్, సువాన్ డాక్ గేట్, మోంతా థాన్ జలపాతం, చియాంగ్ మై నైట్ సఫారి, ఆంగ్‌కేవ్ రిజర్వాయర్, వాట్ ఫా లాట్ హైక్ (సన్యాసుల మార్గం), వాట్ సువాన్ డాక్, తా ఫా వాకింగ్ స్ట్రీట్, వాట్ చియాంగ్ మాన్ యు వంటి అనేక ప్రదేశాలు ఉన్నాయి. ఈ నగరం ట్రిప్ కూడా ఎంతో మధురమైన జ్ఞాపకంగా మారుతుంది.

**థాయ్‌లాండ్‌లో సందర్శించడానికి ప్రసిద్ధ ప్రదేశాలు**

ఇవి మాత్రమే కాదు మీరు గ్రాండ్ ప్యాలెస్, ఎలిఫెంట్ నేచర్ పార్క్, టైగర్ కింగ్‌డమ్, చియాంగ్ రాయ్ వైట్ టెంపుల్, ఫాంగ్ న్గా బే, సఫారీ వరల్డ్, బ్యాంకాక్, పట్టాయా, కో ఫై ఫై, చియాంగ్ మాయి, క్రాబి, అయుతయ, కో స్యామ్యూయి, హువా హిన్‌లను కూడా సందర్శించవచ్చు. కాంచనబురి, థాయ్‌లాండ్‌లోని కావో సామ్ రోయ్ యోట్ నేషనల్ పార్క్, సుఖోథాయ్, దోయి సుతేప్ వంటి ప్రదేశాలను కూడా సందర్శించవచ్చు.

## రోజుకు ఒక గుప్పెడు తిన్నా ఊహించలేనన్ని బెనిఫిట్స్



పెసరట్టు తిన్నవాళ్లకే తెలుస్తుంది.. ఆ రుచి ఏంటో.. పెసరట్టు ఉండే రుచే వేరు. అల్లం, పచ్చి మిర్చి వేసి, కొద్దిగా ఉప్మా పెట్టి.. నెయ్యి వేసి దోరగా కాల్చుకుని తింటే.. తిన్నవాళ్లు ఆహా అంటారు. చెబుతుంటేనే నోట్లో నీళ్లు ఊరుతున్నాయి. అంత రుచిగా ఉంటుంది పెసరట్టు. పెసరట్టుకు మరే పోటీ లేదు. ఇంతకు ముందు రోజుల్లో వారంలో రెండు సార్లు అయినా పెసరట్లు వేసేవారు. కానీ ఇప్పుడు వీటిని పెద్దగా ఎవరూ తినడం లేదు. పెసలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో శరీరానికి కావాల్సిన పోషకాలు చాలానే లభిస్తాయి. పెసలతో వడలు వేసినా చాలా రుచిగా ఉంటాయి. ఉడకబెట్టి గుగ్గిళ్ల రూపంలో తీసుకున్నా టేస్టీగానే ఉంటాయి. గ్యాస్ అని చాలా మంది వీటిని పక్కన పెట్టేశారు. కానీ ఇవి ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ప్రతి రోజూ ఉడకబెట్టినవి ఓ గుప్పెడు తిన్నా చాలా మంచిది. పెసలు తినడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**పెసల్లో ఉండే పోషకాలు:** విటమిన్లు బి2, బి3, బి5, బి6, బి1, ఐరన్, కాపర్, ఫాస్పరస్, ఫొటాషియం, ఫోలేట్, మాగనీస్, జింక్, ఫైబర్, సెలీనియం వంటి పోషకాలు లభిస్తాయి.

రోగ నిరోధక శక్తి: పెసలు తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. ఇమ్యూనిటీ స్ట్రాంగ్‌గా ఉంటే ఎలాంటి వ్యాధులు వచ్చినా తట్టుకుంటారు. అలసట, నీరసం దరి చేరకుండా ఉంటాయి. రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది. సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి.

**జీర్ణ సమస్యలు మాయం:** ప్రస్తుత కాలంలో చాలా మంది జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అజీర్తి, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో పెసలు చక్కగా పని చేస్తాయి. పొట్ట ఆరోగ్యాన్ని కూడా పెంచుతాయి. కడుపులో ఉండే మలినాలు, వ్యర్థాలను బయటకు పంపుతుంది.

**రక్త హీనత:** రక్త హీనత సమస్యతో ఇబ్బంది పడేవారు పెసలు తినడం వల్ల మంచి రిజల్ట్ ఉంటుంది. ఈ సమస్య లేని వాళ్లు తిన్నా ఐరన్ లోపం తలెత్తకుండా ఉంటుంది. రక్తం పడితే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు.

**బ్యాడ్ కొలెస్ట్రాల్ కంట్రోల్:** పెసలు తినడం వల్ల శరీరంలో ఉండే బ్యాడ్ కొలెస్ట్రాల్ అనేది కరిగిపోతుంది. కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల రక్త ప్రసరణ సజావుగా జరుగుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

**అదుపులో షుగర్ వ్యాధి:** బీపీ, షుగర్ వ్యాధులతో బాధ పడేవారు రెగ్యులర్‌గా పెసలు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. షుగర్ అనేది అదుపులోకి వస్తుంది. పెసలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు.

## చనిపోయిన 11 నిమిషాల తర్వాత బతికిన మహిళ స్వర్గం, నరకం చూసి వచ్చిందట షాకింగ్



మరణం ఎప్పుడు ఎలా వస్తుందో, మరణం తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. కానీ, కొందరు మాత్రం మరణం గురించి విచిత్రమైన వాదనలు చేస్తుంటారు. అలాంటిదే ఇక్కడ ఒక మహిళ కూడా ఇదే విధమైన వాదనను చేసింది. ఆ మహిళ క్లినికల్‌గా 11 నిమిషాలు చనిపోయి, తర్వాత మళ్లీ బతికినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే తాను చనిపోయినప్పుడు స్వర్గం, నరకం రెండింటినీ చూశానని చెప్పటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అవును మీరు విన్నది నిజమే.. అమెరికాలోని కాన్సాస్‌కు చెందిన ఓ మహిళ తాను స్వర్గాన్నే కాదు నరకాన్ని కూడా చూశానని చెప్పింది. పూర్తి వివరాల్లోకి వెళితే. 2019 లో 68 ఏళ్ల షార్లెట్ హొమ్స్ హై బీపీతో అనారోగ్యానికి గురికావటంతో ఆసుపత్రి తరలించారు. ఆమె పరిస్థితి విషమించి అపస్మారక స్థితికి చేరుకుంది. ఆమె 11 నిమిషాల పాటు వైద్యపరంగా చనిపోయినట్లు డాక్టర్లు వెల్లడించారు. ఈ సమయంలో తాను స్వర్గానికి వెళ్లినట్లు హొమ్స్ పేర్కొంది. అక్కడ దేవదూతలను, తన కుటుంబ సభ్యులను కలిశానని చెప్పింది. ఇది మనం ఊహించేదానికంటే చాలా అద్భుతంగా ఉంటుందని షార్లెట్ స్వర్గం గురించి వివరించింది. అక్కడ మరణించిన తన తల్లి, తండ్రి, చెల్లిని కలిసిందట. వారు చాలా ఆరోగ్యంగా 30 ఏళ్ల వయసులో ఉన్నట్లు కనిపించారని ఆమె చెప్పింది. ఈ క్రమంలోనే తాను నరకం కూడా చూశానని చెప్పింది. అక్కడ కొంతమంది నర్సులను చూశానని చెప్పింది. అక్కడ అద్భుతమైన చెట్లు, గడ్డి అన్నీ చూశాను. స్వర్గంలో తాను సువాసనగల పువ్వుల వాసన, మధురమైన సంగీతాన్ని విన్నానని చెప్పింది. ఈ అద్భుత అనుభవంతో పాటు, తాను నరకాన్ని కూడా చూశానని చెప్పింది. అంతలోనే మళ్లీ తనను ఎవరో తన శరీరంలోకి లాగబడినట్లుగా అనిపించిందని చెప్పాంది. లేచి చూస్తే ఆసుపత్రి బెడ్‌లో ఉన్నట్లు తెలుసుకుంది. ఆ సమయంలో షార్లెట్ భర్త డానీ తన పక్కనే ఉన్నాడు. రెండు వారాల తరువాత పూర్తిగా కోలుకొని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యింది. అనంతరం చాలా సంవత్సరాల పాటు ఆమె పొందిన ఈ అనుభవాల గురించి అందరితో చెబుతూనే ఉంది. చివరకు 2023, నవంబర్ 28న 72 ఏళ్ల వయసులో ఆమె చనిపోయింది. అప్పటిదాకా తాను స్వర్గం, మరణాంతర జీవితాన్ని అనుభవించినట్లు చెప్పింది. ప్రజలు ఎప్పుడూ ఆశను కోల్పోవద్దని కోరింది. ఈ విషయం గురించి డానీ ఒక షోలో వెల్లడించారు. షార్లెట్ కోమాలో ఉన్నప్పుడు ఆమె పూల గురించి మాట్లాడటం మొదలుపెట్టింది. నేను చుట్టూ చూశాను, ఆ ఆసుపత్రి రూమ్‌లో పూలు ఏమీ లేవు. అప్పుడే నాకు తెలిసింది, షార్లెట్ అప్పుడు ఈ లోకంలో లేదని తమకు అర్థమైందని చెప్పాడు.

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం 27-07-2026

## వార్ 2’ లో తారక్ తెర మీదకొచ్చేదప్పుడే!




‘వార్ 2’ భారీ అంచనాల మధ్య రిలీజ్ కి రెడీ అవుతోంది. ఆగస్టు 14న భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. వార్ 2 భారీ అంచనాల మధ్య రిలీజ్ కి రెడీ అవుతోంది. ఆగస్టు 14న భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. దీంతో హృతిక్ రోషన్ -తారక్ పాత్రలు ఎలా ఉంటాయి? అన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెల కొంది. ఇందులో హీరో హృతిక్ రోషన్ కాబట్టి ఆ పాత్ర పరంగా చూసే పనిలేదు. తారక్ ప్రతి నాయకుడు పాత్ర కావ దంతో? అతడి పాత్ర ఎలా ఉంటుంది? అన్న దానిపై తెలుగు ఆడియన్స్ లో ఒకటే ఉత్కంఠ మొదలైంది. పాత్రలో ఏమాత్రం తేడా జరిగినా థియేటర్లు బద్దలైపోవడం ఖాయమే. ఆర్ ఆర్ ఆర్ సినిమా విషయంలో ఏం జరిగిందో తెలిసిందే. రామ్ చరణ్ పాత్రకు ధీటుగా తారక్ రోల్ లేక పోవడంతో అభిమానులు థియేటర్ల తలుపులు బద్దలు కొట్టడం..తెరను చించేయడం వంటి సన్నివేశాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వార్ 2 లో తారక్ రోల్ పై ఆసక్తి నెలకొంది. అయితే తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం హీరోలిద్దరి మధ్య దెబ్బలాట మామూలుగా ఉండదంటున్నారు. తారక్ విలన్ పాత్ర పోషించినా? సినిమా ప్రారంభమైన పావు గంటకే ఆ పాత్ర ప్రత్యక్షమవుతుందని నిర్మాత నాగవంశీ అంటున్నాడు.తారక్ రోల్ పరిచయమైన దగ్గర నుంచి ముగింపు వరకూ ఒకే టెంపోలో ఆ రోల్ సాగుతుందిట. హీరో హృతిక్ రోషన్ పాత్రకు ఏమాత్రం తగ్గకుండా ఆరోల్ ఉంటుందని..పేరుకే విలన్ తప్ప తారక్ రోల్ చాలా ఎగ్జైటింగ్ గా ఉంటుందంటున్నారు. ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు ఓ ఎత్తైతే..ఇద్దరు కలిసి డాన్సు చేయడం అన్నది సినిమాకు మరో ఎత్తులా నిలుస్తుందని ధీమా వ్యక్తమవుతోంది. మొత్తానికి ఈ ప్రచారంతో తారక్ రోల్ పై హైప్ రెట్టింపు అవుతుంది. అభిమానుల్ని ఏమాత్రం నిరుత్సాహ పరచకుండానే తారక్ రోల్ ని డిజైన్ చేసి వదులుతున్నట్లు కని పిస్తుంది. మరి ఆ సంగతేంటో తేలాలంటే వచ్చే నెల 14 వరకూ వెయిట్ చేయాలి. ప్రస్తుతం తారక్ తెలు గులో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ చిత్రంలోనూ నటిస్తోన్న సంగతి తెలిసిందే.

## టైట్ డ్రెస్‌లో అందాల అనన



బాలీవుడ్ నటుడు చుంకీ పాండే నట వారసురాలిగా ‘స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2’ సినిమాతో హిందీ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టింది అనన్య పాండే. తండ్రి వారసత్వంతో ఇండస్ట్రీలో అడుగు పెట్టడంతో వరుసగా ఆఫర్లు దక్కాయి. కెరీర్ ఆరంభంలో హిట్, ఫ్లాప్‌తో సంబంధం లేకుండా అనన్య పాండే ఆఫర్లు దక్కించుకుంది. అయితే ఇండస్ట్రీలో ఈమె అడుగు పెట్టిన సమయంలోనే కరోనా కారణంగా రెండు ఏళ్ల పాటు కాస్త తక్కువ సినిమాలు చేయాల్సి వచ్చింది. కరోనా తర్వాత ఈమె బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తోంది. తెలుగులో ఈమె చేసిన లైగర్ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. దాంతో టాలీవుడ్ వైపు ఈమె తిరిగి చూడాలి అనుకోలేదు.ప్రస్తుతం బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆకట్టుకునే అందంతో పాటు, రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పుడు ఏం చేసినా కూడా వాటిని ఫోటోలు తీసి ఇన్‌స్టాలో షేర్ చేసి అనన్య పాండే తాజాగా వర్కౌట్ డ్రెస్ ను ధరించి ఆ ఫోటోలను షేర్ చేసింది. అంతే కాకుండా స్విమ్ సూట్‌ను ధించిన సమయంలోనూ ఈమె సోషల్ మీడియాలో ఫోటోలను షేర్ చేయడం చూస్తూ ఉన్నాం. తాజాగా ఈ టైట్ డ్రెస్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అనన్య పాండే చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు.ఈ ఫోటోల్లో అనన్య పాండే ఇంతకు ముందు కంటే చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్‌తో పాటు ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. సన్నగా నాజూకుగా ఉండే అనన్య పాండే ముందు ముందు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. అనన్య పాండేకి అందంతో పాటు నటన ప్రతిభ ఉంది. అందుకే ఆమె బాలీవుడ్‌లో ఈమె సరైన హిట్స్ పడకున్నా ఆఫర్లను అందుకుంటుంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2019 నుంచి సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పేరును సొంతం చేసుకుంది. అయితే నటిగా కమర్షియల్ హిట్ కోసం వెయిట్ చేస్తోంది.రొమాంటిక్ కామెడీ మూవీ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 లో నటించడం ద్వారా తన నటన ప్రతిభను కనబర్చే అవకాశం ను దక్కించుకున్న అనన్య పాండే ఆ తర్వాత పలు సినిమాల్లోనూ నటించింది. తాజాగా ఈమె కేసరి చాప్టర్ 2 సినిమాలో నటించింది. ఆ సినిమా కమర్షియల్‌గా ఫ్లాప్ అయినప్పటికీ నటిగా అందులో పర్వాలేదు అనిపించింది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. వాటితో అయినా ఈమె కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకుంటుందేమో చూడాలి. ఇలాంటి అందమైన రూపం ఉన్న అనన్య పాండేకు లక్ కలిసి రాకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## వోడ్కా బాటిల్‌తో రకుల్ లవ్ షురూ!



‘కెరటం’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన రకుల్ ప్రీత్ సింగ్ లక్కీగా ‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్’ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ‘కెరటం’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన రకుల్ ప్రీత్ సింగ్ లక్కీగా ‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్’ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత రకుల్ ప్రీత్ సింగ్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తక్కువ సమయంలోనే టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ సినిమాలు చేసింది. తెలుగులో ఒకానొక సమయంలో మహేష్ బాబు వంటి స్టార్ హీరో సినిమాకు డేట్లు ఇవ్వలేక పోయింది. మహేష్ బాబుతో ఈమె బ్రహ్మోత్సవం సినిమాలు చేయాల్సి ఉండగా డేట్లు లేకపోవడంతో ఆ సినిమా నుంచి తప్పుకుందని టాక్. మహేష్ బాబుతో ఆ తర్వాత స్పైడర్ సినిమాను చేసిన విషయం తెల్సిందే. ఇలా ఎంతో మంది టాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. టాలీవుడ్‌లో దాదాపు ఐదేళ్ల పాటు బిజీ బిజీగా గడిపిన రకుల్ ప్రీత్ సింగ్ మెల్ల మెల్లగా ప్రాభవం కోల్పోతూ వచ్చింది. ఒకసారి నటించిన హీరోలు మరోసారి ఈమెతో నటించేందుకు ఆసక్తి చూపించక పోవడంతో టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గాయి. ఆ సమయంలో లక్కీగా బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసింది. అయితే అక్కడ కూడా ఆశించిన స్థాయిలో విజయాలను సొంతం చేసుకోలేక పోయింది. రెండేళ్ల పాటు బాలీవుడ్‌లో సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్ అక్కడ కూడా ఆఫర్లు లేకపోవడంతో ప్రస్తుతం అవకాశాల కోసం వెతుక్కుంటోంది. తాజాగా ఈమె ఫరాఖాన్ షో లో పాల్గొంది. ఆ సమయంలో జాకీ భగ్నానీతో ప్రేమ గురించి చెప్పుకొచ్చింది. గత సంవత్సరం జాకీ భగ్నానీతో రకుల్ ప్రీత్ సింగ్ పెళ్లి జరిగింది. వీరిద్దరి మధ్య పరిచయం ఎప్పుడు ఏర్పడింది, వీరి ప్రేమ ఎప్పటి నుంచి సాగుతుంది అంటూ చాలా మందిలో ప్రశ్నలు ఉన్నాయి. వాటన్నింటికి ఫరాఖాన్ కుకింగ్ వ్లాగ్ సందర్భంగా రకుల్ ప్రీత్ సింగ్ చెప్పుకొచ్చింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ... కోవిడ్ 19 లాక్డౌన్ సమయంలో మొదటి సారి జాకీని కలిసినట్లు ఆమె చెప్పుకొచ్చింది. ఆ రోజు తన సోదరుడి పుట్టిన రోజు కావడంతో పార్టీ కోసం కజిన్స్ అంతా వోడ్కా బాటిల్ కోసం వెతికాం. ఆ సమయంలో అందరం కరోనా కారణంగా పీపీఈ కిట్లను ధరించి ఉన్నాం. అప్పుడే జాకీ ఇంటికి చేరుకున్నాం.

## 4 బడా మూవీల రిలీజ్ మంత్స్.. అది నిజమేనా?

టాలీవుడ్ లో బడా హీరోలందరూ తమ అప్ కమింగ్ మూవీస్ తో బిజీగా ఉన్నారు. షూటింగ్స్ లో పాల్గొంటూ తమ షెడ్యూల్స్ ను పూర్తి చేస్తున్నారు. టాలీవుడ్ లో బడా హీరోలందరూ తమ అప్ కమింగ్ మూవీస్ తో బిజీగా ఉన్నారు. షూటింగ్స్ లో పాల్గొంటూ తమ షెడ్యూల్స్ ను పూర్తి చేస్తున్నారు. అందులో కొందరు ఇప్పటికే రిలీజ్ డేట్స్ ను లాక్ చేసుకున్నారు. మరికొందరు త్వరలో విడుదల తేదీలను అనౌన్స్ చేయనున్నారు. ఆ జాబితాల్లో చాలా మంది హీరోలున్నారు. అయితే కొంతకాలంగా బడా హీరోలు నటిస్తున్న సినిమాల విడుదల తేదీల ప్రకటనలు వస్తున్నప్పటికీ.. ఆ తర్వాత మాత్రం మారుతున్నాయి. అనేక కారణాల వల్ల ఛేంజ్ అవుతూ వస్తున్నాయి. ఇప్పుడు సోషల్ మీడియాలో ఓజీ, విశ్వంభర, అఖండ 2, రాజా సాబ్ సినిమాల విడుదలకు సంబంధించిన ఓ రూమర్ ఫుల్ గా స్ప్రెడ్ అవుతోంది. అది నిజమో కాదో తెలియక పోయినా.. వైరల్ మాత్రం అవుతోంది. సెప్టెంబర్ లో పవన్ కల్యాణ్ ఓజీ.. అక్టోబర్ లో చిరంజీవి విశ్వంభర.. డిసెంబర్ లో బాలకృష్ణ అఖండ-2.. 2026 జనవరిలో ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ అవుతాయని ఓ గాసిప్ చక్కర్లు కొడుతోంది. ఇందులో నిజమెంతో తెలియదు కానీ.. వైరల్ మాత్రం అవుతోంది. అయితే పవన్, సుజీత్ కాంబినేషన్ లో రూపొందుతున్న ఓజీ మూవీ.. సెప్టెంబర్ 25న రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. రీసెంట్ గా ఆ విషయాన్ని క్లారిటీ కూడా ఇచ్చారు. దీంతో ఆ రూమర్ లో ఓజీడి రిలీజ్ మంత్ నిజమేనని చెప్పవచ్చు. ఆ విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఆ తర్వాత విశ్వంభర సినిమా విషయానికొస్తే.. చిరంజీవి, వశిష్ట కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఆ చిత్రం ఇప్పటికే థియేటర్స్ లో రిలీజ్ కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. వీఎఫ్ ఎక్స్ వర్క్ పెండింగ్ ఉండడమే కారణంగా తెలుస్తోంది. ఇప్పుడు అక్టోబర్ లో సినిమా రిలీజ్ అవుతుందని ప్రచారం జరుగుతోంది. ఇక అఖండ-2 సెప్టెంబర్ లోనే విడుదల అవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. కానీ డిసెంబర్ కు పోస్ట్ పోన్ అవుతుందని వార్తలు వస్తున్నాయి. అయితే అనుకున్న డేట్ కే మేకర్స్ రిలీజ్ చేస్తున్నారని.. ప్రస్తుతం థియేటర్స్ అరేంజ్మెంట్స్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. బోయపాటి శ్రీను ఆ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అదే సమయంలో ప్రభాస్ లీడ్ రోల్ లో మారుతి రూపొందిస్తున్న రాజా సాబ్ డిసెంబర్ 5న రిలీజ్ కానుంది. దాన్ని వచ్చే సంక్రాంతికి పోస్ట్ పోన్ చేస్తారని రూమర్ స్ప్రెడ్ అవుతోంది. అయితే ఇప్పటికే సంక్రాంతికి పలువురు బడా హీరోలు చిత్రాలు కర్చీఫ్ వేసేశాయి. ఏదేమైనా ఓజీ తప్పితే.. రాజా సాబ్, విశ్వంభర, అఖండ-2 రిలీజ్ కు సంబంధించిన రిలీజ్ మంత్స్ గాసిప్ లో నిజమెంతో చూడాలి.



## వింబుల్డన్ వెళ్లే స్టార్స్‌పై సోఫీ ఆగ్రహం



తాజాగా ప్రముఖ నటి సోఫీ చౌదరి ఇన్‌స్టాగ్రామ్‌లో షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వింబుల్డన్ కి హాజరు అయిన సెలబ్రిటీల గురించి ఇన్ఫ్లుయెన్సర్ల గురించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. లండన్‌లో జరిగిన వింబుల్డన్ 2025 కి ప్రపంచ వ్యాప్తంగా వందల సంఖ్యలో సెలబ్రిటీలు హాజరు అయ్యారు. హాలీవుడ్ నుంచి ప్రపంచ దేశాలకు చెందిన ఎంతో మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు. అక్కడ ఫోటోలు దిగి సోషల్ మీడియాలో షేర్ చేయడంను చాలా మంది స్టేటస్‌గా భావిస్తున్నారు. తెలుగు దర్శకుడు సుకుమార్ తన భార్యతో కలిసి ఆటను చూసేందుకు వెళ్లిన విషయం తెల్సిందే. సోనమ్ కపూర్, అనుష్క శర్మ, విరాట్, అవ్నీత్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, జాన్వీ కపూర్, మిలింద్ ప్రీతీ జింటా, ఊర్వశి రౌతేలా ఇలా ఎంతో మంది ప్రముఖులు సైతం వింబుల్డన్‌ను చూసేందుకు వెళ్లారు. ఈసారి వింబుల్డన్ గేమ్‌లో బాలీవుడ్ సెలబ్రిటీలు ఎక్కువగా పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. హాలీవుడ్ సెలబ్రిటీలు సింపుల్‌గానే వింబుల్డన్‌ను చూసేందుకు వెళ్తే బాలీవుడ్ సెలబ్రిటీలు మాత్రం ఒక అవార్డ్ వేడుకలో హాజరు అయినట్లుగా అందంగా ముస్తాబయ్యారు. అంతే కాకుండా రెడ్ కార్పెట్ పై ఫోటోలు దిగినట్లుగా ఫోటోలు దిగి వాటిని సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడంతో పాటు, తమ తమ పీఆర్ టీంలతో పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో పబ్లిసిటీ అయ్యేలా చేశారు. వింబుల్డన్ వెళ్లిన వారికి గుర్తింపు గౌరవం ఉంటుంది. అందుకే చాలా మంది ఖర్చు ఎక్కువ అయినా సరే అని అక్కడకు వెళ్లి ఫోటోలు దిగి షేర్ చేసిన వారు ఉన్నారు. తాజాగా ప్రముఖ నటి సోఫీ చౌదరి ఇన్‌స్టాగ్రామ్‌లో షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వింబుల్డన్ కి హాజరు అయిన సెలబ్రిటీల గురించి ఇన్ఫ్లుయెన్సర్ల గురించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. అక్కడకు వెళ్లిన వారిలో చాలామందికి ఆటపై ఆసక్తి లేదని, చాలా మంది వ్యక్తిగత అభిరుచితో వెళ్తే, కొందరు ఎంజాయ్ చేసేందుకు వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేసింది. వింబుల్డన్‌ను చాలా మంది సెలబ్రిటీలు ఫ్యాషన్ రన్ వేగా మార్చడం విడ్డూరంగా ఉందని, వారు చేసిన పనితో ముందు ముందు వింబుల్డన్ స్టేజ్ ఒక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ వేడుక మాదిరిగా మారే ప్రమాదం ఉందని సోఫీ చౌదరి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పోస్ట్ చేసింది.

## వైరల్ వయ్యారితో మరోసారి దేవి మ్యాజిక్!



టాలీవుడ్‌లో మ్యూజికల్ హిట్స్ అంటే ఎక్కువగా గుర్తొచ్చే మ్యూజిక్ డైరెక్టర్స్ లలో దేవి శ్రీ ప్రసాద్ పేరు టాప్ లిస్టులో ఉంటుంది. టాలీవుడ్‌లో మ్యూజికల్ హిట్స్ అంటే ఎక్కువగా గుర్తొచ్చే మ్యూజిక్ డైరెక్టర్స్ లలో దేవి శ్రీ ప్రసాద్ పేరు టాప్ లిస్టులో ఉంటుంది. ఎన్నో బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ తో ప్రేక్షకుల మన్ననలు పొందిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తాజాగా “జూనియర్” సినిమాలోని “వైరల్ వయ్యారి” పాటతో మరోసారి తన టాలెంట్‌ను నిరూపించుకున్నాడు. కొత్త హీరో కిరీటి రెడ్డి, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ సినిమాలో.. ఈ మెలోడియస్ అండ్ మాస్ మిక్స్ చేసిన పాట హిట్ అయి, ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాటకు రీల్స్ మోత మొదలైపోయింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకుండా వయ్యారి పాట ప్రతి ఫోన్‌లో వినిపిస్తోంది. డీఎస్పీ కంపోజ్ చేసిన మ్యూజిక్ మాత్రమే కాదు, క్యాచీ లిరిక్స్ కూడా ట్రెండ్ అవుతున్నాయి. సంగీత ప్రవాహానికి తోడు, శ్రీలీల ఎక్స్‌ప్రెషన్స్, కిరీటి ఎనర్జీ పాటను మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి. ఈ పాట ప్రత్యేకత ఏమిటంటే.. కొత్త హీరో కోసం డీఎస్పీ వేసిన సంగీతం ఇది. స్టార్ హీరో లేకపోయినా.. అలాంటి హై ఎనర్జీ సాంగ్ ఇవ్వగల శక్తి డీఎస్పీకే సాధ్యమవుతుంది. తను చేసే ప్రతీ పనిలోనూ డెడికేషన్, కష్టపడే పనితనం కనిపిస్తాయి. అందుకే చిన్న సినిమాగా స్టార్ట్ అయిన “జూనియర్” మూవీకి నేషనల్ లెవెల్ రిచ్ వచ్చింది. ఇటీవల కాలంలో పుష్ప 2, తండేల్, కుబేరా సినిమాలకి సంగీతం అందించిన డీఎస్పీ.. ఇప్పుడు “జూనియర్” పాటతో మరో మ్యూజిక్ సంచలనం నమోదు చేశాడు. ఆయన్ని ఎందుకు హిట్ మెషీన్ అంటారో మరోసారి రుజువైంది. పాటలతో సినిమాల రేంజ్‌ను పెంచగల సత్తా ఉన్న మ్యూజిక్ డైరెక్టర్ అని చెప్పకనే చెప్పాలి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పాటకు డ్యాన్స్ చేసే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక డీఎస్పీ చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా సినిమాలో హైలైట్ అయ్యే అవకాశం ఉంది. “కుబేరా” టీజర్‌లో వినిపించిన బీజీఎమ్ ఇప్పటికే ప్రేక్షకులను ఫిదా చేసింది. అలాగే “వైరల్ వయ్యారి” పాట సినిమా రిలీజ్‌కి ముందు ఓ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది.

Editor, Printed, Published and Owned by RACHAKONDA CHANDRA SEKHAR RAO , H. NO. 14-15/3, INDIRA GANDHI NAGAR, MANDAL-VELDURTHI, KURNOOL, ANDHRA PRADESH - 518216, Printed at VSAR PUBLICATIONS , 41/1077,SANKARAPURAM, KADAPA, Y.S.R., ANDHRA PRADESH - 516002. E-mail : arunabhumi6@gmail.com. RNI : APTEL/25/A1236, Cell : +91 99899 24749